




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 124 | ది. 16-8-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 124 | Date : 16-8-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


# వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

- స్వర్ణాంధ్ర ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం
- అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుద్దాం
- వచ్చే 20 ఏళ్లలో ప్రపంచాన్ని గెలవాలి
- వ్యక్తిగత విజయాలు దేశ నిర్మాణంలో భాగం
- జాతీయత, దేశభక్తితో సీఎం చంద్రబాబు స్ఫూర్తిదాయక ప్రసంగం
- మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి, పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించిన సీఎం
- ప్రతిభ కనపర్చిన పోలీసులకు పతకాలు అందించిన ముఖ్యమంత్రి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాల ప్రదర్శన

## అమరావతిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అమరావతి,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌ను వికాసం నుంచి వైభవం వైపు నడిపిస్తున్నామని.. సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2047 స్వర్ణాంధ్ర సాధన సంకల్పం 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో ఆయన మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి జాతీయత, దేశభక్తితో కూడిన స్ఫూర్తి దాయకమైన ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మనకు స్వాతంత్ర్యం అంత తేలికగా ఒక్కరోజులో ఒక్కరి పోరాటంతో రాలేదు. దశాబ్దాల పోరాటం ఎందరో మహనీయుల బలిదానం, మరెందరో అమరవీరుల ప్రాణత్యాగం మనకు స్వాతంత్ర్యాన్ని అందించాయి. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు చూసిన స్వప్నాన్ని సాకారం చేద్దాం. 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నెంబర్ 1 చేద్దామన్న లక్ష్యంతో పనిచేద్దాం. హక్కుల్ని, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయాలన్న ఆలోచనతో పనిచేద్దాం. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలి. ఈ దేశానికి మనం ఏం ఇవ్వగలం అని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. మనం ఏ పనిచేసినా దేశ భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని, సమాజహితం కోసం పనిచేయాలి. విద్యార్థి ఆవిష్కరణలతో రైతులు ప్రకృతి సాగుతో, ఉద్యోగి అంకిత భావనతో, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి. వ్యక్తిగత విజయాలన్నీ దేశ నిర్మాణంలో భాగం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్ లక్ష్యం, మనం రూపొందించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఏపీ దేశానికి బలమైన రాష్ట్రంగా ఎదగాలి. అంతా కలిసి ఐక్యంగా స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధిద్దాం. దీనికి దృఢమైన సంకల్పం చేద్దాం". అని ముఖ్యమంత్రి అన్నారు

**ప్రతిసారీ రాష్ట్రానికి సవాళ్లే..** "గత పాలనలో రాష్ట్రం ఐదేళ్ల పాటు విధ్వంసమైంది. వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఐదేళ్లు చీకటి రోజులు చూశాం. గత పాలకుల అహంకారం, అసమర్థత, అవినీతి, అరాచకంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనకబడింది. ఆర్థికంగా రాష్ట్రానికి కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను తీసుకున్నాం. గడచిన రెండేళ్లలో ఏపీని నిలబెట్టాం. తొలి సంతకం నుంచే సంక్షేమానికి, అభివృద్ధికి, సుపరిపాలనకు అసలైన అర్థం చెప్పాం. 26 నెలల్లోనే ప్రజలకు మార్పు కనిపించేలా చేశాం. విధ్వంసం నుంచి వికాసం వైపు... సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు... అనిశ్చితి నుంచి ఆత్మవిశ్వాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ ఇదే మన లక్ష్యం. దీనికోసం 10 సూత్రాలు రూపొందించుకున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ మా ప్రభుత్వ విధానం. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్నాం. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ చేపట్టాం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారం, ఈ మూడు రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాయి. పోలవరం, అమరావతి విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్, అంతర్జాతీయ పెట్టుబడులు ఇలా అన్నింటిలోనూ కేంద్రం సహకారం అందిస్తోంది. అన్ని వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడంతో నేడు వృద్ధి రేటు 11.3 శాతానికి పెరిగింది. రాష్ట్రానికి గుదిబండగా మారిన గత పాలకులు చేసిన అప్పులను రీషెడ్యూలు చేసి 370 రుణాలపై వడ్డీభారం తగ్గించ గలిగాం. ఇప్పటి వరకు రూ.8,269 కోట్లు ఆదా అయ్యేలా చర్యలు చేపట్టాం. 26 నెలల్లో రూ.1.50 లక్షల కోట్లు సంక్షేమానికి రూ.1.34 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. పేదల జీవన ప్రమాణాల్ని పెంచేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. మెగా డీఎస్సీకి అడ్డంకులు సృష్టించినా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ చేస్తాం. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. యువత ప్రతిభకు ఆకాశమే హద్దు వారి ఆవిష్కరణలకు ప్రపంచం జై కొట్టాలి." అని సీఎం అన్నారు

**రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ..** "పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పెంచేందుకు 28 కొత్త పాలసీలు తీసుకొచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. దీంతో 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఒక ఏడాదిలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి రావడం మనపై నమ్మకాన్ని పెంచింది. రెండేళ్లలో ఎఫ్‌డిఐ ఆరున్నర రెట్లు పెరిగింది. గూగుల్ ఏఐ డాటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జెఎస్ డబ్ల్యు స్టీల్, దాల్మియా సిమెంట్, ఎఎం గ్రీన్ అమోనియా, హీరో, రాయల్ ఎన్ ఫీల్డ్, స్వర్ణగిరి గోల్డ్ మైన్ వంటి అనేక ప్రాజెక్టులు వచ్చాయి..95 వేల కోట్ల విలువైన బిపిసిఎల్ వంటి భారీ ప్రాజెక్టు పట్టాలెక్కుతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో 36 రోజుల్లోనే ఆమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాం.

## లోక్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు





**విజయవాడ, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మరియు ప్రథమ మహిళ సమీరా నజీర్ శనివారం నాడు విజయవాడలోని లోక్ భవన్ ఆవరణలో తేనీటి విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీమతి లిసా గిల్ తమ జీవిత భాగస్వాములతో కలిసి హాజరయ్యారు. గనులు మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పౌర సరఫరాలు, ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, ఏపీ సమాచార కమిషన్ ప్రధాన సమాచార కమిషనర్ మరియు కమిషనర్లు, డీజీపీ, అఖిల భారత సర్వీస్ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, విజయవాడ పోలీస్ కమిషనర్, రక్షణ శాఖ అధికారులు, క్రీడాకారులు, ప్రతిభావంతులైన విద్యార్థులు, పద్మ అవార్డు గ్రహీతలు, మీడియా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆరోగ్య కార్యకర్తలు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో ఉన్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ అతిథులకు స్వాగతం పలికి 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బస్సు ఛార్జీ మిగిలింది... మా ఆదాయం పెరిగింది

- స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం కార్యక్రమం సందర్భంగా మహిళలతో సీఎం ముఖాముఖి

**అమరావతి,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** గతేడాది ఆగస్టు 15న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 87 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రోజుకు సుమారు 24 లక్షల ప్రయాణాలు జరుగుతున్నాయని చెప్పారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు తమ డబ్బును ఆదా చేసుకుంటున్నారని.. ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు, వ్యాపారాలకు వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని సీఎం అన్నారు. స్త్రీ శక్తి పథకం వల్ల మహిళలకు ప్రయా ణ స్వేచ్ఛతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం పెరిగాయని చెప్పారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభించి ఏడాది అయిన సందర్భంగా స్త్రీ శక్తికి సంవత్సరం... రెట్టింపైన ఆత్మవిశ్వాసం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. రాజధానిలో జెండావిష్కరణ తర్వాత





అమరావతి పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీఎం క్యాంప్ కార్యాలయం వరకు మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన సీఎం మహిళలకు తేనీటి విందు ఇచ్చారు. ప్రయాణం పొడవునా.. ఆ తర్వాత తేనీటి విందు సందర్భంగా మహిళలతో ముఖ్యమంత్రి ఆత్మీయంగా ముచ్చటిస్తూ కుటుంబ పరిస్థితులు, ఆదాయం, ఉపాధి, పిల్లల చదువులు, ఆరోగ్యం, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. కాకినాడ జిల్లాకు చెందిన ఓ మత్స్యకార మహిళతో మాట్లాడిన సీఎం... చేపల విక్రయానికి ఎక్కడెక్కడికి వెళ్తారని, స్త్రీ శక్తి పథకం వల్ల ఎంత మేరకు ప్రయోజనం కలుగుతోందని అడిగారు. బస్సు చార్జీల కోసం గతంలో ఖర్చయ్యే డబ్బు ఇప్పుడు మిగులుతోందని.. నెలకు సుమారు రూ.4 వేలు ఆదా అవుతోందని ఆమె తెలిపారు. తనకు మధుమేహం సమస్య ఉందని, ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధితో మందులు కొనుగోలు చేస్తున్నట్టు చెప్పడంతో... సీఎం ఆమె ఆరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకున్నారు.

## రేపు మూడు జిల్లాల్లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పర్యటన



**హైదరాబాద్, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదివారం కామారెడ్డి, ములుగు, హనుమకొండ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కందర్‌పల్లి చేరుకుని, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ విందుకు హాజరవుతారు. అనంతరం ములుగు జిల్లా మేడారం చేరుకుని వన దేవతల సమ్మక్క--సారలమ్మ గద్దెలను దర్శించుకుంటారు. అక్కడి నుంచి ములుగు పట్టణానికి చేరుకుని గట్టమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన పైలాన్? ఆవిష్కరించి, కొత్త కలెక్టరేట్? సముదాయాన్ని ప్రారంభిస్తారు. అక్కడ నుంచి హన్మకొండ జిల్లా పరకాల చేరుకుని వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## తీవ్ర జ్వరం తో హైదరాబాద్ కు డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర జ్వరం కారణంగా ఈ సాయంత్రం లోక్ భవన్‌లో నిర్వహించే "ఎట్ హోమ్" కార్యక్రమానికి హాజరుకాలేక పోతున్నారని డిప్యూటీ సీఎం కార్యాలయం "లోక్ భవన్" అధికారులకు తెలియజేశారు. శనివారం ఉదయం కాకినాడలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఆ సమయంలో జ్వరం తీవ్రం కావడంతో కార్యక్రమాన్ని మధ్యలోనే ముగించుకున్నారు. రాజమహేంద్రవరంలో వైద్యులు ఉప ముఖ్యమంత్రి పరీక్షించారు. కొంత ఉపశమనం కలిగిన అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్తారు. ఇటీవల పవన్ కళ్యాణ్ కుడి భుజానికి శస్త్ర చికిత్స జరిగిన సంగతి విదితమే. శస్త్ర చికిత్స అనంతరం చేయించుకోవాల్సిన ఫిజియో థెరపీ గురించీ వైద్య నిపుణుల సూచనలు స్వీకరించనున్నారు.




## ఒకే కాలంలో ఒకే మండలంలో ఎక్కువ కాలం సేవలందించిన అధికారులకు ఉత్తమ అధికారి అవార్డులు



**విస్సన్నపేట,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సుదీర్ఘకాలంగా పనిచేసే బదిలీ అయిన ఎస్ ఐ రామకృష్ణకు ప్రస్తుతం పని చేస్తున్న ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణీలకు ఉత్తమ ఎస్ఐ ఉత్తమ ఎంపీడీవో ఉత్తమ మండల తాసిల్దార్ అవార్డు రావడం పట్ల పడు రాజకీయ పార్టీల నాయకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ , విద్యాసంస్థల అధినేతలు పరిసర ప్రాంతవాసులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్( చిన్ని) పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా బొమ్మసాని సుభాష్ కుమార్



**హనుమాన్‌జంక్షన్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం కానుమోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రేడ్–1 అధికారి బొమ్మసాని సుభాష్ కుమార్ ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో బొమ్ములూరు, కానుమోలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సుభాష్ కుమార్ తన విధి నిర్వహణలో నియమ నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని గ్రామ–స్తులు కొనియాడారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై వెంటనే స్పందించి, వాటి పరిష్కారానికి చొరవ చూపడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు. ప్రస్తుతం కానుమోలు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయన గత ఏడాది కాలంగా అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించి, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ నవీన్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) చేతుల మీదుగా ఆయన అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, ప్రజలు, సచివాలయ ఉద్యోగులు సుభాష్ కుమార్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు, పురస్కారాలు అందుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## ప్రజా సేవకు ప్రోత్సాహం.. అట్లూరి శ్రీనివాసరావుకు మంత్రి చేతుల మీదుగా పురస్కారం



**హనుమాన్‌జంక్షన్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పీ4 భాగస్వామ్యంతో ప్రజలకు తాగునీటిని అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాపులపాడు గ్రామ టీడీపీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావును మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు. ప్రజలకు అవసరమైన సమయంలో తాగునీటిని అందించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. పీ4 భాగస్వామ్యంలో భాగంగా అట్లూరి శ్రీనివాసరావు ప్రజలకు తాగునీటి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి సేవలందిస్తున్నారు. ప్రజా సేవలో భాగస్వామ్యమవుతూ సామాజిక బాధ్యతను చాటుకుంటున్న ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా అట్లూరి శ్రీనివాసరావుకు స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆర్డీఓగా ఎ. కుమార్‌కు అవార్డు



**తిరువూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ. కుమార్ కి ఉత్తమ ఆర్డీఓగా అవార్డు లభించింది. మంత్రి వర్యులు నారా లోకేష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. రెవెన్యూ పరిపాలనలో సమర్థవంతమైన విధులు నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, క్షేత్రస్థాయి పర్యటనలు, అధికారుల పనితీరుపై పర్యవేక్షణ తదితర అంశాల్లో చురుకైన పాత్ర పోషించినందుకు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎ. కుమార్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు.

## లింగారెడ్డి పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కోడూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎంసి చైర్మన్ కడవకొల్లు రాంబాబు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గ ,జనసేన నాయకులు యర్రంశెట్టి దామోదర్ , కడవకొల్లు రామచంద్రరావు, కడవకొల్లు పోతయ్య , శ్రీలంశెట్టి సుబ్బారావు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ సేవా పురస్కారం అందుకున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సాతూరి సురేష్



**కోడూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా కోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామ సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా సేవలందిస్తున్న సాతులూరి సురేష్ కు ఉత్తమ సేవా ప్రతిభ పురస్కారం అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల రామకృష్ణాపురం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పనిచేసిన సురేష్ తన విధి నిర్వహణలో నియమ నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని గ్రామస్తులు కొనియాడారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై వెంటనే స్పందించి, వాటి పరిష్కారానికి చొరవ చూపడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు. ప్రస్తుతం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆయన గత ఏడాది కాలంగా అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించి, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభా సేవా పురస్కారం అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ నవీన్, చేతుల మీదుగా ఆయన అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, సచివాలయ ఉద్యోగులు , పంచాయితీ అధికారులు,సురేష్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు, పురస్కారాలు అందుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తిరువూరులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

● పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థినుల ఉత్సాహం, దేశభక్తి స్ఫూర్తి ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ గీతాలాపనతో పాఠశాల ప్రాంగణం దేశభక్తి భావంతో మార్మోగింది.అనంతరం జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికొన్నతో పాఠశాలలో పదో తరగతి ఎక్కువ మార్కులు సాధించిన వారికి 10000 రూపాయలు ప్రోత్సాహం అందించారు మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు



**విస్సన్నపేట,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో 80 స్వాతంత్ర దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీపీ గద్దల మల్లయ్య, పోలీస్ స్టేషన్ ఎస్ఐ అర్జున రాజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ నాగార్జున, అసిస్టెంట్ మేనేజర్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయం ఏఈఓ ఉష, ఆర్యవైశ్య కళ్యాణ మండపం గోళ్ళ వెంకట గురునాధరావు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కేవీ నాగేశ్వరరావు, మండల వైసీపీ కార్యాలయం అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్.వి కుటుంబరావు, బస్టాండ్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడ్డల రాంబాబు , పి శాంతభూషణం తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ మండల ప్రజా పరిషత్ కార్యక్రమాలలో కూటమి పార్టీల సభ్యులు కూడా హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో హరికృష్ణ కుమార్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. మాజీ ఉపసర్పంచ్ మందపాటి సత్యనారాయణ, మాజీ వార్డ్ మెంబర్లు పిల్లి రాజేష్, లకుం పవన్ లతో పాటు , మురుగుల ప్రసాద్, వేమన తదితర టిడిపి నాయకులు హాజరై దేశ నాయకుల చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆవరణలో అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, కార్యదర్శి జాన్ బాబు, కోశాధికారి జె అప్పారావు తదితరులు జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశభక్తి గీతాలు.. నృత్యాలతో అలరించిన విద్యార్థులు



**హనుమాన్‌జంక్షన్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ సిద్ధార్థ విద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వీరమాచనేని సత్యప్రసాద్, శ్రీమతి ఉప్పులూరి శ్రీదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ, నైతిక విలువలను అలవర్చుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూవ్‌మెంట్ వేలేరు ఇన్‌స్ట్రక్టర్ మిక్కిలినేని పద్మజా రాధిక విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించి, మెడిటేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే విద్యార్థులతో ధ్యాన సాధన చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి యోగా సాధనను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటామని, యోగా ప్రయోజనాలను కుటుంబ సభ్యులు, స్నేహితులతో పంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. పంచశీల మార్గంలో నడుస్తూ, పంచభూతాలను ప్రేమిస్తూ ఆరోగ్యకరమైన, సమతుల్య జీవన విధానంతో బంగారు భవిష్యత్తును నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యాలయ ప్రిన్సిపాల్ వీరమాచనేని ధనలక్ష్మి, ఇన్‌చార్జ్ ఉప్పులూరి శ్రీదేవి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, నృత్యాలతో అలరించారు. చివరగా ముఖ్య అతిథులను సన్మానించి కార్యక్రమాన్ని ముగించారు.

## వీరవల్లి జెడ్పీ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యిని శ్రీమతి పి. నిర్మల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యా యేతర సిబ్బంది జాతీయ జెండాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో మానవహారం ఏర్పాటు చేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యా కమిటీ చైర్మన్ సిహెచ్. నాని బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రము ఖులు గుండపనేని ఉమావర ప్రసాద్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నాని, ఎంపీటీసీ అమృతవల్లి సూర్యనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ లంక అజయ్, ఈలప్రోలు నళినీ కాంత్,మందాడి రవీంద్ర, తదితరులు పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల సహకారంతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు తదితర ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. గత విద్యా సంవత్సరంలో చదువు, క్రీడలు, ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థులను గుర్తించి నగదు పురస్కారాలతో ప్రోత్సహించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కృషి చేశారు.

## ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రవేటు పాఠశాలల్లో, సోసైటీ కార్యాలయాలల్లో, శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ ప్రాగణం లో శనివారం ఘనంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు బాలికల పాఠశాల లో విద్యా కమిటీ చైర్మన్ బుద్ధా వేమన్న జాతీయ జెండా ను వేగురావేశారు. అనంతరం జరిగిన సభ లో మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి, మాజీ జెడ్పిటిసి లు కాకాని శ్రీనివాసరరావు, గజ్జి కృష్ణ మూర్తి, ఆర్యా వైశ్య ప్రముఖులు స్వామి గోపాలరావు, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్, పాఠశాల ప్రాధానోపాధ్యాలు నక్కా బాబు రావు, సీనియర్ ఉపాధ్యాయు లు ముక్క సత్యనారాయణ లు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. అలాగే పోలీసు స్టేషన్ లో ఎస్ ఐ అర్జున్ త్రివర్ణ మూడురంగుల పతకాన్నీ ఏగరవేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం పై స్పెషల్ ఆపిసర్ కె వి సుభా రావు త్రివర్ణ పతకాని ఏగరవేశారు. శ్రీ తిరుపతమ్మ ఆలయ ప్రాంగాణం లో ఏర్పాటు చేసిన వేడుకలు వద్ద ఆలయ చైర్మన్ చుంచు రమేష్ బాబు జెండా ను ఎగుర వేశారు.అనంతరం పెనుగంచి ప్రోలు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘ చైర్మన్ కర్ల వెంకటనారాయణ జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర ఉద్యమంలో నాయకులు చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలు, పెద్దలు అందరూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి యనమదల నరసింహారావు( పెద్దబ్బాయి ) మాజీ కార్యదర్శి శివరామట్ల కొండల శర్మ, కనపర్తి శ్రీనివాసరావు, తాడపునేని సత్యంబాబు, పోనకాల రవికాంత్, రేగండ్ల సైదేశ్వర రావు, కాకాని బ్రహ్మం, కర్ల నాగేశ్వరరావు, కట్టా సత్యనారాయణ, గింజుపల్లి రామారావు, దేవరశెట్టి రాంబాబు , కంభం చిరంజీవి, మునిపోయిన మల్లయ్య పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదల శ్రీనివాసరరావు కార్యదర్శి బోళ్ల రవికుమార్ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో స్వర్ణాంధ్ర సాధనకు అడుగులు వేయాలి -కేసరి

● వెంకటాపురంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**జి.కొండూరు(వెంకటాపురం),ఆగష్టు 15 (వార్తాప్రభ) :** మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.వెంకటాపురం గ్రామ టీడీపీ అధ్యక్షులు కేసరి వెంకటేశ్వరరెడ్డి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు.అనంతరం కేసరి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య స్ఫూర్తితో స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉయ్యాల రాజా, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ సచివాలయం, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జై భీమ్ రావ్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది జగ్గారపు మల్లికార్జున ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని జగ్గారపు మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. దేశంలో రాష్ట్రాలు అన్ని రంగాల్లోని అభివృద్ధి చెందాలన్నారు. దళితులకు ఇవ్వాల్సిన పథకాలను పునఃరుద్ధరించాలని విజయవాడలో జేబీపీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెబిపి పార్టీ నాయకులు, న్యాయవాదులు మరియు వివిధ సంఘాల నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రగూడెంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

● జాతీయ జండా ఎగరవేసి గౌరవ వందనం సమర్పించిన పిఎసిఎస్ చైర్మన్ రోశాలు



**మైలవరం (చంద్రగూడెం),ఆగష్టు 15 (వార్తాప్రభ) :** మండలంలోని చంద్రగూడెం గ్రామంలో ది.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణ లో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు.ఆ సంఘ చైర్పర్సన్ మోర్ల వెంకట రోశాలు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన విధానాన్ని ఆయన వివరించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది స్కూల్ విద్యార్థులు,నాయకులు సంఘ డైరెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## మైలవరం మండల పరిషత్ కార్యాలయంలో 'ఇండిపెండెన్స్ డే' వేడుకలు



**మైలవరం (చంద్రగూడెం),ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.మండల పరిషత్ అధ్యక్షురాలు ఇస్లావతు ప్రసన్న రాణి జాతీయ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆమె డిప్యూటీ ఎంపీడీవో జయ ప్రకాష్, ఇస్లావతు స్వామి,కార్యాలయ సిబ్బంది పలువురితో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేశారు.అనంతరం ఎంపీపీ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి–2 బాలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాసరి కోటమ్మ జ్ఞాపకార్థం అన్నదానం

**గుడివాడలో 100 మంది నిరుపేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ**



**గుడివాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పేదవాడి ఆకలి తీర్చడమే నిజమైన సేవ అన్న మానవతా స్ఫూర్తితో దాసరి కోటమ్మ జ్ఞాపకర్థాం ఆమె కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఆర్డీవో ఆఫీసు, స్టేషన్ రోడ్డు, మున్సిపల్ ఆఫీసు తదితర ప్రాంతాలల్లో ఆకలితో ఉన్న నిరుపేదలను గుర్తించి సుమారు 100 మందికి భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. తల్లి జ్ఞాపకాలను సేవ ద్వారా చిరస్థాయిగా నిలుపుకోవాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వేడివేడి భోజనం అందుకున్న పేదలు కన్నీళ్లతో ఆశీర్వదించారు. ఈ సేవా కార్యక్రమంలో దండమూడి సీతారామయ్య, దాసరి సురేష్, దాసరి పవన్ కుమార్, దాసరి కిషోర్, దాసరి పార్వతి తదితర కుటుంబ సభ్యులు పాల్గొని భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. తల్లి పేరుతో చేసిన ఈ చిన్న సహాయం ఎంతో మంది ఆకలి తీర్చి సమాజంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

## 80 వ స్వతంత్ర దినోత్సవ జండాను ఆవిష్కరణ చేసిన కొత్తగూడెం మేయర్ మూడు గణేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి సుజాతనగర్, 80 వ స్వతంత్ర దినోత్సవ జండాను శనివారం ఆవిష్కరణ చేసిన సిపిఐ కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీన అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ తొలి మేయర్ గా సుజాతనగర్ తొలిసారి గా సుజాతనగర్ 22వ డివిజన్ కార్పొరేషన్ కార్యాలయంలో 80 వా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ రజబ్ అలీ ప్రాతినిధ్యం వహించిన ఊరులో జెండా ఆవిష్కరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు 22వ డివిజన్ కార్పొరేటర్ లింగం పుష్పావతి మరియు సిపిఐ సుజాతనగర్ టౌన్ సెక్రెటరీ బొడ్డు కేశవరావు అధికారులు కిరణ్ కుమార్ సిబ్బంది తదితరులు జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు

## దేశ అభివృద్ధిలో యువత కీలకపాత్ర వహించాలి

**-కాంగ్రెస్ యువనేత ధాత్రీ నాథ్ గౌడ్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):** హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధాత్రీనాథ్ గౌడ్ తన సతీమణి సింధుతో కలిసి ప్రజయ్ సిటీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజయ్ సిటీలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం ధాత్రీనాథ్ గౌడ్ ఆధ్వర్యంలోని ఎన్‌ఎంజీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ప్రజయ్ సిటీ పార్కులో నిర్వహించిన బాడ్మింటన్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ధాత్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఎన్‌ఎంజీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్‌లోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ధాత్రీనాథ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, యువత, క్రీడాకారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యువత కష్టపడి చదువుకుని దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించాలి


**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):** నల్లగండ్ల డివిజన్ పరిధిలోని కేశవ్‌నగర్, గోపనపల్లి, గోపనపల్లి తండా, ఎన్‌టీఆర్ నగర్, నల్లగండ్ల గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు సురేందర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాజు నాయక్, హనుమంత్, బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్.**



**జవహర్ నగర్, ఆగస్టు 15:** (వార్తా ప్రభ) జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ మరియు డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమ వేడుకలు డివిజన్ పరిధిలో పలు కాలనీ లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,తెలంగాణ స్టేట్ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనువాస్ మరియు మేడ్చెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళే పల్లి సదనంద్,మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బల్లి శ్రీను, మాజీ కార్పొరేటర్లు కృష్ణ గౌడ్,ఏడ్ల శ్రీనివాస్ రెడ్డి,కుతాడి సాయికుమార్, సుబ్రమణ్యం, మాజీ ఎంపీటీసీ బొబ్బిలి మంజుల, కో ఆప్షన్ సభ్యులు శ్వేత ముకేశ్,మరియు మాజీ అధ్యక్షులు మాజీ మాట్ల వినయ్,ఓబీసీ చైర్మన్ పసుపులేటి భాస్కర్ ఎస్సీ సెల్ చైర్మన్ కొలిపాక సాయికిరణ్,మాట్ల శ్రీను, అశోక్ గుప్తా,డిఎస్ఎస్ వెంకటేష్, గజ్వేల్ శంకర్,నాయకం భాస్కర్, కొయ్యాడ అజయ్, జగదీష్,ప్రసాద మరియు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## "అనురాగ్" లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









**కాప్రా, ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి** యెల్లారెడ్డి గూడ లో కల "అనురాగ్" మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఉత్సాహభరితమైన, దేశభక్తి పూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.00 గంటలకు మాస్టర్ జయ గోపాల్ బృందం, డా. రామ్, ఫౌండర్ ఆఫ్ అనురాగ్, బిందు, డైరెక్టర్ ఆఫ్ అనురాగ్, లను మార్చ్ పాస్ట్ చేసి గౌరవ వందనముతో స్వాగతించారు. డా. రామ్, మరియు బిందు పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్నిఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఉదయము 11.00 గంటలకు మూడవ అంతస్తులో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమములను డా. రామ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భముగా డా. రామ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు. దేశభక్తి, ఐక్యత, జాతీయ సమైక్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులారా ప్రతి బిడ్డలో క్రమశిక్షణ, దేశ భక్తి మానవత్వమును నింపాలి. మరీ ఈ ప్రత్యేక మానసిక దివ్యాంగులలో ప్రేమ చూపే తత్వము ఎక్కువగా వుంటుంది. స్వార్థం అనే అంశము వీరిలో శూన్యమని చెప్పవచ్చు. ఈ రోజు మనం స్వేచ్ఛ గా వున్నాం. కానీ ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత. చదువులో కానీ, ఆటలలో కానీ, సేవలో కానీ ఎక్కడ వున్నా దేశం గురించి ఆలోచించాలి అని అన్నారు. చెత్త వేయకుండా వుండడం, అబద్ధం చెప్పకుండా ఉండడం, పెద్దలను మరియు సంస్కృతిని గౌరవించడం ఇవన్నీ కూడా దేశ సేవే అని అన్నారు. స్వాతంత్ర్యం అంటే మన ఇష్టం వచ్చినట్లు బ్రతకడం కాదు, బాధ్యత నెరిగి జీవించడం అని తెలిపారు. మరియు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు బాధ్యతాయుతమైన పౌరులుగా కృషి చేయాలని తెలియచేసారు. ఈ సందర్భముగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో ప్రత్యేక విద్యార్థులు ప్రదర్శించిన స్వాతంత్ర సమరయోధుల వేషధారణ, దేశభక్తి గీతాలు, గ్రూప్ డాన్సు, సోలో డాన్సు, స్కిట్ లతో చిన్నారులు తమ దేశ భక్తిని చాటుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రసన్న, స్పెషల్ ఎడ్యుకేటర్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన దృశ్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ కార్యక్రమములో పాల్గొన్న ప్రత్యేక విద్యార్థులకు పి. బిందు ప్రోత్సాహక బహుమతులను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అందరికి మిఠాయి మరియు బూంది ప్యాకెట్ లను పంచి పెట్టారు. చివరగా ప్రసన్న టీచర్ వోట్ అఫ్ థాంక్స్ తెలియ చేసారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో రామగుండం అభివృద్ధి!!

● విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ● మరిన్ని ప్రతిష్టాత్మక పనులకు శ్రీకారం ● ఆరు నెలలు పూర్తి చేసుకున్న పాలకవర్గం ● ఆదర్శ నగరంగా రామగుండం తీర్చిదిద్దుతాం ● మేయర్ మహంకాళి స్వామి



**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు 15 (వార్తాప్రభ):** స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా రామగుండం నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని మేయర్ మహంకాళి స్వామి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం కేవలం చరిత్రలో నిలిచిపోయిన ఘట్టం కాదని, ప్రగతి, సమానత్వం, స్వయం సమృద్ధి దిశగా సాగాల్సిన నిరంతర ప్రయాణమని పేర్కొన్నారు. రామగుండం నగరం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్న తీరు సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ చొరవతో సమకూరుతున్న వందల కోట్ల రూపాయల నిధులతో విద్య, వైద్యం సహా అన్ని రంగాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో నగర రూపురేఖలను మరింత మార్చే ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పాలకవర్గం ఆరు నెలల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుందని చెప్పారు. ఈ కాలంలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కమిషనర్, అధికారులు, సిబ్బంది అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. రామగుండాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన, ప్రగతిశీల నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణ శ్రీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం, నగర అభివృద్ధికి ఇదే సహకారాన్ని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది, మెప్మా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌టీపీసీలో వైభవంగా స్వాతంత్ర్య వేడుకలు!!

● ఆకట్టుకున్న సీఐఎస్‌ఎఫ్ ప్రదర్శన ● అలరించిన విద్యార్థుల కవాతు ● దేశ నిర్మాణానికి కృషి చేయాలి ● దేశ ప్రగతిలో ఎన్‌టీపీసీ పాత్ర కీలకం ● ఈడీ చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు 15 (వార్తాప్రభ):** దేశభక్తి, జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా ఎన్‌టీపీసీ రామగుండం అండ్ తెలంగాణ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం పీటీఎస్ టౌన్‌షిప్‌లోని ఎంజీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమ ప్రాంగణం దేశభక్తి భావనలతో మార్మోగింది. ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. జాతీయ గీతాలాపన అనంతరం సీఐఎస్‌ఎఫ్ ఫైర్‌వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన త్రివర్ణ ప్రదర్శన ఆకట్టుకుంది. టౌన్‌షిప్ సెక్యూరిటీ, సీఐఎస్‌ఎఫ్, పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ స్వాతంత్ర్యం విలువలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎన్‌టీపీసీ అభివృద్ధితో పాటు దేశ నిర్మాణంలో ఉద్యోగులు మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో త్రివర్ణ బెలూన్లను గాల్లోకి వదిలి స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటారు. సీఎస్‌ఆర్ కార్యక్రమంలో భాగంగా జెమ్ బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. బాలభవన్, విద్యావిహార్ వెల్ఫేర్ వింగ్, డ్రిల్ బృందాలు, టౌన్‌షిప్ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. నాగ్‌పూర్‌కు చెందిన ఏరోవిజన్ ఏరోమోడలింగ్ ఫౌండేషన్ నిర్వహించిన ప్రత్యేక ఏరో షో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి పరేడ్ అవార్డులు, ప్రత్యేక గుర్తింపు జ్ఞాపికలు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మోటివేషనల్ అవార్డులు ప్రదానం చేశారు. బీయూహెచ్ మెరిటోరియస్ అవార్డులతో ప్రతిభావంతులను సత్కరించారు. ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమానికి విశేషంగా కృషి చేసిన వారికి హెల్త్ ఛాంపియన్స్, వెల్‌నెస్ అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమం, సామాజిక బాధ్యత పట్ల ఎన్‌టీపీసీ నిబద్ధతను అధికారులు చాటిచెప్పారు.

## జవహర్ నగర్‌లో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జవహర్ నగర్, ఆగస్టు 15:** (వార్తా ప్రభ)జవహర్ నగర్ మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న సిపిఐ స్థలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజల హక్కుల సాధనకు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నర్సింలు, ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి వి. వెంకటాచారి, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, ఏఐటియుసి మండల అధ్యక్షులు ఏ. ఎల్లయ్య, పార్టీ నాయకులు వి. రవి నాయక్, భాస్కరరావు, కే. జయమ్మ, సిహెచ్. మాధవి, డి. మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## స్వాతంత్ర సమరయోధులు త్యాగాల స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కాంగ్రెస్ సీనియర్ నేత ఎండి అన్వర్ షరీఫ్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎం.డి.అన్వర్ షరీఫ్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరంమియాపూర్ యూత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్, సుభాష్ చంద్రబోస్ నగర్,టు వీలర్ బైక్ అసోసియేషన్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎమ్మెల్యే క్యాంపస్ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎం.డి.అన్వర్ షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎం.డి.అన్వర్ షరీఫ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మియాపూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, విద్యార్థులు, కాలనీవాసులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలి


**-మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్.**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు,బస్తీలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ప్రేమ్‌నగర్ బీ బ్లాక్, ప్రేమ్‌నగర్ ఏ బ్లాక్, మార్తాండ్‌నగర్, హనీఫ్ కాలనీ,రాజారాజేశ్వరనగర్ కాలనీ, సఫారీ నగర్, శ్రీరామ్‌నగర్ ఏ బ్లాక్, ఓల్డ్ పీజేఆర్ నగర్ కాలనీల్లో స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ,దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కొండాపూర్ డివిజన్ ప్రజలతో పాటు ప్రతి ఒక్కరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తాం

**-శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):** మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండావందనం చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కో-ఆపరేటివ్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, తాజా మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్‌రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం...రీజన్ అదేనా ?

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు మరింత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఓటర్ల జాబితా ఇపుడు కీలకంగా మారింది. పాత ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తామని ఇంతకు ముందు అధికారులు చెప్పినట్లుగా ప్రకటనలు వచ్చాయి. అయితే పాత జాబితాతో ఎలా నిర్వహిస్తారు అన్న విమర్శలు వచ్చిపడ్డాయి. అందులో షిఫ్ట్ అయిన ఓటర్లు చనిపోయిన ఓటర్లు, మ్యాపింగ్ లో లేని ఓటర్లు అంతా కలసి ఏకంగా 45 లక్షల మంది దాకా పక్కకు పోయారు. డబుల్ ఎంట్రీ ఓటర్లను కూడా తగ్గించి చూపించారు. దాంతో నాలుగు కోట్ల దాకా ఉన్న ఏపీ ఓటర్ల సంఖ్య మూడున్నర కోట్లకు వచ్చింది. దాంతో పాత జాబితా అంటే ఇవన్నీ మళ్ళీ చర్చకు వస్తాయి. దాంతోనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ విషయంలో తర్జన భర్జన పడుతోంది అంటున్నారు ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ ఓటర్ల తుది జాబితా ఈ ఏడాది అక్టోబర్ 3 న విడుదల కానుంది. ప్రస్తుతం ముసాయిదా జాబితా అందుబాటులో ఉంది, దీనిపై అభ్యంతరాల స్వీకరణ ఆగస్టు 30 వరకు కొనసాగుతుంది. అందులోనే పక్కాగా వివరాలు అన్నీ వస్తాయని అంటున్నారు. సర్ ప్రక్రియలో తొలగించిన 45 లక్షల ఓట్ల నుంచి కూడా వివరణలు తీసుకుని సవరణలు చేస్తే ఓటర్లు ఇంకా పెరుగుతారు. అలాగే యువ ఓటర్లు కొత్త ఓటర్లను కూడా చేరుతారు. అది కచ్చితమైన ఓటర్ల జాబితా అవుతుందని అంటున్నారు. మరి ఆ ఓటర్ల జాబితా చేతిలో పడితేనే తప్ప రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలను నిర్వహించలేదని అంటున్నారు. అందుకే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు రెండు నెలల తరువాతనే జరుగుతాయని అంటున్నారు. ప్రస్తుతం ఆగస్టు మధ్యలో నడుస్తోంది. అక్టోబర్ 3న తుది జాబితా వచ్చిన తరువాత అన్నీ వేగవంతంగా పూర్తి చేస్తే అదే నెలలో స్థానిక ఎన్నికలు ప్రారంభించి రెండు విడతలుగా నిర్వహించవచ్చు అని అంటున్నారు. ఇక అదే సమయంలో ఓటర్ల జాబితాతో పాటుగా రిజర్వేషన్లు, కోర్టుకేసులు వంటి వాటి విషయంలోనూ స్పష్టత రావలసిన అవసరం ఉంది అని అంటున్నారు. ఇలా ఈ కీలక విషయాలపై స్పష్టత వచ్చిన తర్వాతే ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగే అవకాశం ఉందని చెబుతున్నారు. మొత్తం మీద రాష్ట్ర ఎన్నికల సంఘం అయితే సిద్ధంగా ఉంది. ఇక అక్టోబర్ అంటే పండుగల నెలగా ఉంది. దసరా ఉత్సవాలు పెద్ద ఎత్తున పది రోజుల పాటు సాగుతాయి. దాంతో అక్టోబర్ మూడవ వారం కూడా ముగిసిపోతుంది. అలా అన్నీ పూర్తి చేసుకున్న తరువాత అక్టోబర్ నెలాఖరులో ఎన్నికలు జరిగే వీలుందని అంచనా వేస్తున్నారు. ఆ సమయం అయితే అన్ని విధాలుగా అనుకూలంగానే ఉంటుందని కూటమి ప్రభుత్వం కూడా భావిస్తోంది అని అంటున్నారు. మొత్తం మీద మరో రెండు నెలలకు పైగా స్థానిక ఎన్నికల సమరం ముందుకు జరిగే అవకాశాలు అయితే ఉన్నాయని అంటున్నారు. ఎపుడు ఎన్నికలు జరిగినా కూటమిదే విజయం అని అధికార పార్టీ ధీమాగా ఉంది.


## పశ్చిమ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 15 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ వెస్ట్ డిప్యూటీ తహసీల్దార్ పి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆఫీస్ ఆవరణలో తమ ఆఫీస్ సిబ్బంది తో కలసి జండా వందన కార్యక్రమం చేసారు..ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ ఈ పవిత్రమైన రోజున మన దేశం కోసం ప్రాణాలర్పించిన మహావీరులను మనం గుర్తుచేసుకోవాలి. వారి కలలు కన్న భారత దేశం తీర్చి దిద్దుటకు ప్రభుత్వం కార్యక్రమాలు ప్రజలకు చేరువవుటకు మనందరం శక్తి వంచన లేకుండా కృషి చేయాలనీ సిబ్బంది కి హిత వు పలికారు..ఈ కరిక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మరియు ఆఫీసు సిబ్బంధి ఉర్దూ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**విజయవాడ పశ్చిమ ఆగష్టు 15 :(వార్త ప్రభ ప్రతినిధి)** గత ఐదు సంవత్సరాలుగా నగరంలో వివిధ సేవాకార్యక్రమాలు చేస్తున్న హరివిల్లు ఫౌండేషన్ వారు వారి కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిట్టినగర్ కె.ఎల్.రావు నగర్ లోనిఎస్. ఎస్. కె. జె. ఎమ్ అప్పర్ ప్రైమరీ స్కూలులోనివిద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్స్, బిస్కట్స్, బుక్స్,పెన్నులు, పెన్సిళ్లు, పెన్సిల్ బాక్సులు మొదలైన స్టేషనరీ ఐటమ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఎమ్.శశికాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిరుపేద కుటుంబాలకు చెందిన ఈ ఎయిడెడ్ స్కూలు పిల్లలకు వారి చదువుకు ఉపయోగపడే విధంగా తమవంతుగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పెన్సిల్ బాక్సులు ఇతర స్టేషనరీ ఐటమ్స్ అందజేయడం తమ ఫౌండేషన్ బాధ్యతగా భావిస్తున్నామని, ఇటువంటి



ఎయిడెడ్ పాఠశాలల్లోని పిల్లలను చదువులో ప్రోత్సహించే కార్యక్రమాలు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా చేపడితే ఎయిడెడ్ పాఠశాలల పిల్లలు విద్యలో మరింత మెరుగ్గా రాణించడానికి అవకాశం ఉంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన దుద్దుకూరి శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం గవర్నమెంటు పాఠశాలలతో పోలిస్తే ఎయిడెడ్ పాఠశాలల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంటుందని, కనీస సౌకర్యాలు కూడా లేని ఎయిడెడ్ పాఠశాలలు చాలా ఉన్నాయని, అటువంటి పాఠశాలలను గుర్తించి హరివిల్లు ఫౌండేషన్ వారు పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు తమవంతుగా సాయమందించడానికి ముందుకురావటం హర్షణీయమని అన్నారు. ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డా.శరత్ కుమార్, పాఠశాల ఇన్చార్జ్ అధ్యాపకురాలు శ్రీమతి. ఆశా కిరణ్, ఫౌండేషన్ సీనియర్ సభ్యులు ఎం. బాలసూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మొహమ్మద్ రఫీ,కార్యవర్గ సభ్యులు శ్రీమతి. శ్రీదేవి, శ్రీమతి. కిరణ్మయి, జి.ఎన్.బి.అప్పలరాజు, కోడిదాసు శ్రీనివాసరావు, పిల్లాడి త్రినాథ్, నజీర్ మొహమ్మద్, ఎమ్.రామకృష్ణ, యస్మిత, దుష్యంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**జాతీయ పతాకావిష్కరణ చేసి, ప్రగతి నివేదిక సమర్పించిన ఈవో వి.కె. శీనా నాయక్**

**50 మంది సిబ్బందికి ప్రోత్సాహక ప్రశంసా పత్రాల ప్రదానం**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 15 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయరాజ గోపురం ప్రాంగణంలో కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆలయ భద్రతా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, గత ఏడాది కాలపు వార్షిక ప్రగతి నివేదికను సమర్పించారు.?భక్తుల సంతృప్తిలో అగ్రస్థానం: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేల్లో దేవస్థానం భక్తుల సంతృప్తి స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఈవో తెలిపారు. గత 10 సంవత్సరాలగా రథం సెంటర్‌లో దేవస్థానం భూమి ఆక్రమణలో ఉండగా, అవి తొలగించి భక్తుల సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.?రికార్డు స్థాయి ఉత్సవాలు: దసరా మహోత్సవాల్లో 18 లక్షల మందికి పైగా భక్తులకు విస్తృత వసతులు కల్పించామని, గత దశాబ్ద కాలంలోనే అత్యధికంగా ముగిసిన ఆషాఢ మాసంలో 6 లక్షలకు పైగా భక్తులు సారె సమర్పించారని పేర్కొన్నారు. 250 మందికి పైగా చిన్నారులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించామని తెలిపారు.?అభివృద్ధి పనులు ఙ డిజిటల్ సేవలు: నూతన లడ్డూ పోటు భవనం, నూతన అన్నప్రసాద భవనం నిర్మాణ పనులు పూర్తి దశకు చేరాయని, పవిత్ర కృష్ణానది హారతులకు శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు.'మనమిత్ర' వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ సేవలు, కియోస్కులు అందుబాటులోకి తెచ్చామన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ సహకారంతో ఇంద్రకీలాద్రికి వచ్చే ప్రతి సామాన్య భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**50 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాల బహుకరణ:** విధుల్లో విశేష ప్రతిభ, అంకితభావం కనబరిచిన దేవస్థానంలోని వివిధ విభాగాలకు చెందిన 50 మంది సిబ్బందికి ఆలయ చైర్మన్ మరియు ఈవో గార్లు ప్రోత్సాహక ప్రశంసా పత్రాలను అందజేశారు.ప్రశంసా పత్రాలు పొందిన వారిలో అర్చకులు, కార్యాలయ సిబ్బంది, ఇంజనీరింగ్, సెక్యూరిటీ, శానిటేషన్ (పారిశుద్ధ్యం), కేశఖండన శాల మరియు వేద పాఠశాల సిబ్బంది ఉన్నారు.ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డులు అందుకోవడంతో సిబ్బందిలో హర్షం వ్యక్తమైంది.ఈ కార్యక్రమంలో వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ, విజయవాడ విద్యార్థులు నృత్యాచార్య సప్పుశివకుమార్ ఆధ్వర్యంలో కళా ప్రదర్శన చేసారు. సంప్రదాయపాఠశాల, గాంధీ నగర్ విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు.?ఈ వేడుకల్లో దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ అవ్వారు శ్రీనివాసరావు, శ్రీ టి. హరికృష్ణ, శ్రీమతి టి. రమాదేవి, శ్రీమతి ఎస్. సరిత, ఆలయ వైదిక కమిటీ సభ్యులు, ఇంజనీరింగ్ మరియు పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ, నైతిక పతనాలు దేశానికి అత్యంత ప్రమాదకరం

**ఐఎంఏ అధ్యక్షులు, డాక్టర్ టి. సేవకుమార్**



**గుంటూరు టౌన్ ఆగష్టు 15 :(వార్త ప్రభ ప్రతినిధి)** స్వాతంత్ర్యనంతరం దేశం శాస్త్ర ,సాంకేతిక, ఆర్థిక రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించినా నేడు కుటుంబ , సమాజపరంగా... పరిపాలన, రాజకీయాల పరంగా నైతిక ,న్యాయ, ధర్మ పతనం జరుగుతోందనిఈ పతనం దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమని ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. 80 వ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా శనివారం ఉదయం ఐఎంఏ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఆయన ప్రసంగించారు . ప్రస్తుత పరిస్థితులలో జాతీయ దృక్పథాన్ని అలవర్చుకొని, స్వయం క్రమశిక్షణను పెంపొందించుకొని, సామాజిక అసమానతను తొలగించేందుకు, దేశాభివృద్ధికి ...రాష్ట్రాల అభివృద్ధికి తోడ్పడే రాజకీయ వ్యవస్థలను నిర్మించుకునేందుకు దేశ పౌరులందరూ సంఘటితమై తీవ్రంగా కృషి చేయవలసిన అవసరం అత్యవసరమై ఉన్నదన్నారు. జిఎంఏ అధ్యక్షులు డాక్టర్ వై సంజయ్ మాట్లాడుతూ ఈ ఎనిమిది దశాబ్దాలలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవటం మన విధి అన్నారు. ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ చేబ్రోలు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కుల మత రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ సమాజాభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ప్రముఖ మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ జి. కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశం లో ప్రకృతి మనకిచ్చిన వనరులను సద్వినియోగపర్చుకోవాలన్నారు .వైద్యులు అందరూ ప్రజారోగ్య పరిరక్షణకు కృషిచేసి ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణానికి తోడ్పడాలన్నారు. పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ మోపర్తి శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరెడ్డి, జిఎంఏ కార్యదర్శి డాక్టర్ జి. రాజేష్, సీనియర్ వైద్యులు డాక్టర్ బి బి అప్పారావు, డాక్టర్ కే సురేష్ కుమార్, డాక్టర్ అనిత ,డాక్టర్ నాగ వెంకట సంతోష్ కుమార్ పలువురు ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు .

# డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, విజయవాడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**విజయవాడ పశ్చిమ ఆగష్టు 15 వార్త ప్రభ ప్రతినిధి** డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, విజయవాడలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఉత్సాహం మరియు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. టి. బుల్లయ్య, ప్రిన్సిపాల్, డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల మరియు డా. పి. జగదీష్, మెడికల్ సూపరింటెండెంట్, డా. ఏ.ఎల్. ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి, విజయవాడ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు కళాశాల వైద్యులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది, పీజీ స్కాలర్స్ మరియు ఇంటర్న్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశభక్తి, క్రమశిక్షణ, అంకితభావం మరియు వృత్తిపరమైన నైపుణ్యాల ప్రాముఖ్యతను డా.



బుల్లయ్య మరియు డా. జగదీష్ వివరించారు. ఆయుర్వేద విద్య, పరిశోధన మరియు వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంలో విద్యార్థులు, వైద్యులు మరియు సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

**ప్రతిభావంతులకు బహుమతులు, సత్కారాలు** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు స్కాలర్లకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.డా. ఎ. షణ్ముఖ సంతోషి -- శల్యతంత్రంలో టాపర్, డా. ఎస్. శ్రావణ కీర్తి -- పంచకర్మలో టాపర్, టి. శివ పార్వతి పద్మిని -- శరీర క్రియలో టాపర్, వి. విజయ తేజస్విని -- రచనా శరీరంలో టాపర్, పి. దేవి వైష్ణవి స్కాలర్‌షిప్ గ్రహీత ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ముఖ్య అతిథులు అభినందించారు. విద్యార్థులు మరియు పీజీ స్కాలర్స్ విద్యతో పాటు పరిశోధన, వైద్య సేవలు మరియు ఆయుర్వేద అభివృద్ధిలో ప్రతిభను కనబరిచి, సమాజానికి మరియు దేశానికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.ఆయుర్వేదం యొక్క ప్రాచీన వైద్య విజ్ఞానాన్ని ఆధునిక పరిశోధనతో అనుసంధానం చేస్తూ, నాణ్యమైన విద్య మరియు వైద్య సేవలను అందించేందుకు డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.దేశ స్వాతంత్ర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయుర్వేద అభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణ మరియు దేశ సేవకు అంకితమవుదామని ప్రతిజ్ఞ చేస్తూ కార్యక్రమం ముగిసింది.

# పశ్చిమ వైసిపి కార్యాలయం వద్ద ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి వెలంపల్లి, జిల్లా అధ్యక్షులు దేవినేని**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 15 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక బ్రాహ్మణ వీధిలో గల పశ్చిమ వైసిపి కార్యాలయం వద్ద భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ పాల్గొని నాయకులు, కార్యకర్తల సమక్షంలో వారు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన ఎందరో అమరవీరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛా భారతం అని కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగం కల్పించిన హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయడమే నిజమైన దేశభక్తి అని ఆయన స్పష్టం చేశారు.ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు పార్టీ శ్రేణులు ప్రజల్లోనే ఉంటూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం తమ గళాన్ని బలంగా వినిపిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ చైర్మన్ లు బండి పుణ్యశీల, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, క్లస్టర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# బుద్ధా వెంకన్న ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కె. నాగుల్ మీరా**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 15 :(వార్త ప్రభ ప్రతినిధి)**భారత దేశపు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న కార్యాలయం వద్ద నిర్వహించిన జెండా వందనం కార్యక్రమంలో నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ కె. నాగుల్ మీరా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.కె. నాగుల్ మీరా మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా భారతదేశమని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి పథంలో భారతదేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోకొట్టేటి హనుమంతరావు, సాదరబోయిన ఏడుకొండలు, పత్తి నాగేశ్వరరావు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, మహమ్మద్ పతావుల్లా, శివ, బాలు, జోగేశ్వరరావు, సత్యనారాయణ, ఈగల సాంబ, కొంచెం దుర్గారావు, గంగాధర్ రెడ్డి, అడ్డూరి కొండలరావు, ఎమ్ రాంబాబు, మహిళ నాయకురాలు ఆశ, తుపాకుల రవణమ్మ, పితాని పద్మ, సుఖాసి సరిత, ఎర్రం శెట్టి పద్మ, విక్టోరియా, మట్టి లక్ష్మి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెలంపల్లి పుట్టినరోజు సందర్భంగా బాషీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 15: (వార్త ప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి, వైసిపి పశ్చిమ కన్వీనర్ వెలంపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా 54 డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వైసీపీ నాయకులు షేక్ హసన్ భాషా (బాషి) ఆధ్వర్యంలో 500 మంది పేదలకు అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ విద్యాధరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి వెలంపల్లి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ విద్యాధరరావు మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి వెలంపల్లి శ్రీనివాసరావు ఎంతో కృషి చేశారని చెప్పారు. ప్రజా నాయకుడైన వెలంపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు నగరంలో వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలను శీనన్న పుట్టినరోజు సందర్భంగా నిర్వహించడం జరిగిందన్నారు. వైసిపి నాయకులు భాషి మాట్లాడుతూ ప్రజల మనిషి అయిన వెలంపల్లి శ్రీనివాసరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు వెలంపల్లి శ్రీనివాసరావు అని ఆయన కొనియాడారు. తమకు ఈరోజు రెండు పండుగలు అని, ఒకటి భారత స్వాతంత్ర దినోత్సవం కాగా, రెండోది వెలంపల్లి శీనన్న పుట్టినరోజు వేడుకని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 54వ డివిజన్ అధ్యక్షులు అప్సర్, వైసిపి ఎన్టీఆర్ జిల్లా వైసీపీ మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ యూనస్, వైసీపీ రాష్ట్ర మున్సిపల్ విభాగం సెక్రటరీ పైడి శ్రీను, వైసిపి ఎన్టీఆర్ జిల్లా మహిళా మైనార్టీ విభాగం ఉపాధ్యక్షురాలు సల్మా సుల్తానా, వైసిపి నాయకులు షేక్ మున్వర్ భాషా, షేక్ అబ్దుల్ ఘని, పేటేటి నాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు:



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 15 :(వార్త ప్రభ ప్రతనిధి)** వించిపేట లో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్ నందు శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవశీ ఘనంగా నిర్వహించినట్లు డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ పతకాన్ని విద్యాంజలి ఎడ్యుకేషనల్ సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీమతి పుప్పాల అంజలి ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి ద్వారావతి ఫౌండేషన్ అధ్యక్షులు సంతోష్ విశిష్ట అతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవించాంగలుగుతున్నాముఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుని వారి అడుగుజాడల్లో నడుస్తూ మన భారత దేశాన్ని మరింత అభివృద్ధి మార్గం లో నడిపించాలి అని విద్యార్థులకు వివరించారు.తెలుగుదేశం పార్టీ 54 డివిజన్ ప్రెసిడెంట్ అజీజ్ హాజరై విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, దేశానికి సేవ చెయ్యాలి అని హితువు పలికారు.స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు దేశనాయకుల వేష ధారణ తిలకించిన పలువురు పేరెంట్స్ ఆనందాన్ని వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కే . జ్యోత్స్న, సుధీర్ కుమార్, షాలిని,ఖమర్ జహాన్ ఫర్హానా, సునీత, గాయత్రి, స్వర్ణలత, అర్షదున్నిసా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా.. అభివృద్ధి పథంలో కృష్ణా జిల్లా : మంత్రి కొల్లు రవీంద్ర

● రైతులు, బలహీనవర్గాలు, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట ● 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి కొల్లు రవీంద్ర ● జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ● వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం నవీన్, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు

**మచిలీపట్నం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి**కృష్ణా జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు చేపడుతోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నం పోలీసు కవాతు మైదానంలో శనివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎం. నవీన్, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడుతో కలిసి మంత్రి జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసు కవాతును పరిశీలించారు.శాంతికి చిహ్నంగా ఆకాశంలో శాంతికపోతాలు, బెలూన్లు ఎగరవేశారు. జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న పి ఫోర్ మార్గదర్శిలు, మహిళ పారిశ్రామికవేత్తలు, ప్రగతిశీల ఆదర్శ రైతులను సత్కరించి జ్ఞాపికలు అందించారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, పోలీసులకు మెడల్స్ అందించి అభినందించారు.అదేవిధంగా వివిధ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, స్టాళ్ల ఏర్పాటు తిలకించి బహుమతులు అందించారు.ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంతో పాటు అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం



పారదర్శక విధానాలతో ముందుకు వెళ్తోందని అన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా 2026-27లోనూ గృహ నిర్మాణ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తున్నామని చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రయోజనం కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. మహిళల ఆర్థిక స్వయంప్రతిపత్తి కోసం అమలు చేస్తున్న పథకాలు, భద్రత, రక్షణకు తీసుకుంటున్న కఠిన చర్యలను పునరుద్ఘాటించారు. విద్యారంగంలో మౌలిక వసతులను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు ఇతర విద్యా సహాయ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి



తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించి దేశ, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కే సాంబశివరావు, జి బాలసుబ్రమణ్యం, ఎస్ కరుణ కుమారి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## చేజర్ల పోలీస్ స్టేషన్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చేజర్ల ఆగస్టు 15 (వార్తాప్రభ)**చేజర్ల స్థానిక పోలీస్ స్టేషన్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎస్సై అయ్యప్ప ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నడుమ శనివారం ఘనంగా నిర్వహించడం జరిగినది. జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులతో కలిసి సెల్యూట్ చేశారు.జాతీయ గీతం ఆలపించడం అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.అలాగే అందరికీ మార్నింగ్ టిఫిన్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ అయ్యప్ప మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల గురించి ప్రతి ఒక్కరం అవగాహన కలిగి వారి వీరోచిత గాధలను స్మరించుకుంటూ వీరమరణం పొందిన ప్రతి ఒక్కరికి హంసల సంచి నమస్కరించాలని వారు పోరాటం వల్లే మనకు స్వాతంత్రం వచ్చిందని మనకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని సంపాదించి పెట్టిన మహావీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ ప్రజాస్వామ్యంలో ముందుకు నడవాలని స్థానిక ఎస్సై అయ్యప్ప విద్యార్థులకు ప్రజలకు తెలుపుతూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెటర్నరీ అసిస్టెంట్ రియాజ్‌కు అత్యుత్తమ సేవల పురస్కారం

**చేజర్ల మండలం నెర్నూరు స్వర్ణ గ్రామానికి గర్వకారణం**



**చేజర్ల ఆగష్టు 15 (వార్తాప్రభ)** మండలంలోని నెర్నూరు స్వర్ణ గ్రామానికి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ రియాజ్ తన విధుల పట్ల చూపిన అంకితభావం పశుసంవర్ధక రంగంలో అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ మంత్రి నారాయణ చేతుల మీదుగా అత్యుత్తమ సేవల పురస్కారాన్ని అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషకులకు అవసరమైన పశువైద్య సేవలను అందించడం పశువుల ఆరోగ్య పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించడం ప్రభుత్వ పథకాలను పశుపోషకులకు చేరువ చేయడంలో చూపిన ప్రత్యేక శ్రద్ధకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. రియాజ్‌కు లభించిన ఈ గౌరవం నెర్నూరు స్వర్ణ గ్రామానికే కాకుండా చేజర్ల మండలానికి కూడా గర్వకారణమని గ్రామస్థులు పశుపోషకులు మరియు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ గ్రామీణ ప్రజలకు సేవలందిస్తున్న రియాజ్‌ను పలువురు అభినందించారు.

## ఎన్డీయే కార్యాలయంలో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..




**విజయవాడ పశ్చిమ ఆగష్టు 15 :(వార్త ప్రభ ప్రతినిధి)** భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారు చూపిన దేశభక్తి, సేవా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు.13 యేళ్ల ప్రధాని మోదీ పాలనలో దేశంలో సాధించిన ప్రగతిని, స్థానిక స్థాయిలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్ , సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్దేశించిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అడ్డూరి శ్రీరామ్ పిలుపునిచ్చారు.ఈ వేడుకలలో దుర్గమ్మ గుడి మాజీ చైర్మన్ పైలా సోమి నాయుడు,ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఎస్. కే పట్నాయక్, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ మోర్చా ఇన్చార్జ్ దుర్భేసుల హుస్సేన్, ఓబిసి మోర్చాజిల్లా అధ్యక్షులు కందుల సుబ్రమణ్యం యాదవ్, వాణిజ్య విభాగం కన్వీనర్ పచ్చిపులుసు వెంకట శివప్రసాద్, బీజేపీ జిల్లా సెక్రెటరీ పైలా సురేష్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్భేసుల మీరావలి , బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా సెక్రటరీ షేక్ కరిముల్లా, చుక్కా నరేష్,సుజనా న్యాయ మిత్రా బాయన హేరంబ కుమార్,స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ దాడి అప్పారావు, ఊర్మిళా నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణా, బీజేపీ నేతలు కోటేశ్వరరావు (నాని)జ్ఞాన జయబాలన్, అల్లంకి శ్రీనివాస్, బెన్నా భక్తుల సోమేశ్వరరావు,విశ్వేశ్వరరావు,టీడీపీ నాయకులు పచ్చవ మల్లికార్జునరావు , జనసేన నాయకులు బొమ్ము రాంబాబు, బొమ్ము గోవింద లక్ష్మీ, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## తహసీల్దార్ కె.వి. శివయ్యకు ప్రశంసా పత్రం

**రెవెన్యూ సేవల్లో విశిష్ట సేవలు.. మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ప్రశంసా పత్రం**

**గన్నవరం, ఆగష్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ సేవల్లో సమర్థంగా పనిచేసిన గన్నవరం తహసీల్దార్ కె.వి. శివయ్యకు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మచిలీపట్నంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎక్సైజ్ మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ నవీన్ చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడంలో శివయ్య ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా ప్రజా ఫిర్యాదులను పెద్ద సంఖ్యలో స్వీకరించి వాటిని సమర్థవంతంగా పరిష్కరించడంతో పాటు 100 శాతం ప్రజా సంతృప్తి రేటు సాధించడం ఆయన పనితీరుకు నిదర్శనంగా నిలిచింది. ఈ పనితీరును గుర్తించిన జిల్లా యంత్రాంగం ఆయనను జిల్లా స్థాయిలో అత్యుత్తమ అధికారిగా గుర్తించి ప్రశంసా పత్రంతో సత్కరించింది. రైతులకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారంలోనూ శివయ్య చొరవ చూపుతున్నారు. భూ సమస్యలు, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, పట్టాదారు పాస్‌బుక్‌ల జారీ తదితర సేవలను రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులు, ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, నివాస తదితర ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేస్తూ ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందిస్తున్నారు. ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటికి పరిష్కారం చూపడంలో ఆయన చూపుతున్న చొరవకు ప్రశంసలు లభిస్తున్నాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, రైతుల రెవెన్యూ సమస్యలు, ధ్రువీకరణ పత్రాల జారీ వంటి అంశాల్లో తహసీల్దార్ కె.వి. శివయ్య కనబరుస్తున్న పనితీరు ఇతర అధికారులకు ఆదర్శంగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందించడం మరింత బాధ్యతను పెంచిందని, ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని శివయ్య తెలిపారు.

## నిస్వార్థ సేవకు నిదర్శనం.. టీడీపీకి అండగా.. ప్రజలకు బాసటగా..

**ఆకాశాన్నంటిన గౌస్ బాషా జన్మదిన వేడుకలు**






**చంద్రగిరి: ఆగష్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి** నిస్వార్థ సేవకు మారుపేరు.. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకుడు.. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ తెలుగుదేశం పార్టీతోనే ఉంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నేత.. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నమ్మినబంటుగా ప్రజా సేవకు అంకితమవుతున్న చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. గౌస్ బాషా జన్మదిన వేడుకలు శుక్రవారం చంద్రగిరి పట్టణంలో ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినం సందర్భంగా అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో వేడుకలు సందడిగా సాగాయి.చంద్రగిరి టీడీపీకి గౌస్ బాషా ఒక బలమైన అండగా నిలుస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, అధిష్ఠానం నిర్ణయాలను గౌరవిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నానితో సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రముఖులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో గౌస్ బాషా నివాసానికి చేరుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అభిమానుల అభినందనలు, శుభాకాంక్షలతో ఆయన నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పిలిస్తే పలికే వ్యక్తిగా, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గౌస్ బాషాకు మంచి గుర్తింపు ఉందన్నారు. ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు తనను సంప్రదిస్తే తన పరిధిలో సహాయం చేయడానికి ముందుండే స్వభావం ఆయనదని కొనియాడారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు.చంద్రగిరి ప్రాంత అభివృద్ధితో పాటు టీడీపీ సంస్థాగత బలోపేతానికి గౌస్ బాషా చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. భవిష్యత్తులోనూ ఆయన మరింత ప్రజా సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మకూరు జనసేన ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**ఆత్మకూరు ఆగష్టు 15 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జనసైనికులు జనసేన నాయకులతో కలిసి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ సీనియర్ నేత నలిశెట్టి శ్రీధర్ ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగమూర్తుల ఫలితమే ఈ రోజు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవం.ప్రజలు పూర్తి స్వేచ్ఛా స్వతంత్రాన్ని అనుభవించేందుకు సర్వ హక్కులు కలిగి స్వేచ్ఛగా జీవించడానికి బానిసత్వం ఎవడన్నాడేందుకు ఎందరో గొప్ప గొప్ప మహానుభావులు వారి ప్రాణాలను తృణప్రాయంగా వదిలేశారని తెలిపారు.భారత్ మాతాకు జై అంటూ జాతీయ జెండా ఎగురవేసి గర్వంగా మేము భారతీయులం అనే నినాదాన్ని చాటి చెప్పారు.

## ఆత్మకూరు ఆర్డీవో బి. పావనికి విశిష్ట సేవా పురస్కారం



**ఆత్మకూరు ఆగష్టు 15 (వార్తాప్రభ)** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్న ఆత్మకూరు ఆర్డీవో బి. పావని విశిష్ట సేవా అవార్డును అందుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరులో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా ఆమె ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.ప్రజలు ఎటువంటి సమస్యతో ఆర్డీవో కార్యాలయాన్ని ఆశ్రయించినా సమస్యను వెంటనే పరిష్కరించేందుకు బి. పావని ప్రత్యేక చొరవ చూపుతున్నారని స్థానికులు తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకే ఆమె ఈ అవార్డుకు ఎంపికయ్యారని పేర్కొన్నారు.ఆత్మకూరు ప్రాంతంలో ఆమెకు అవార్డు లభించడంపై వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్డీవో బి.పావనికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చేజర్ల ఆగష్టు 15 (వార్తాప్రభ)** మండల పరిషత్ కార్యాలయంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ సమైక్యతను చాటి చెప్పారు స్వాతంత్ర సమరయోధుల గురించి వారు ఎన్నో యుద్ధాలు చేసి మనకి స్వాతంత్రం తెచ్చిపెట్టి స్వేచ్ఛ జీవితాన్ని మనకు అందించారని వారి సేవలో ఈ దేశానికి గర్వకారణం అని ప్రతి పౌరుడు స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను స్మరించుకుంటూ ఉండాలన్నారు అనంతరం బస్టాండ్ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి దేశం కోసం పోరాడిన గొప్ప నాయకుల గురించి ప్రసంగించారు అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి సొసైటీ చైర్మన్ బూదళ్ళ వీర రాఘవరెడ్డి టిడిపి ఎస్సీ సెల్ నాయకులు సోమవరపు హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ వైద్య కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తిరుపతి, ఆగష్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి:** తిరుపతిలోని ఎస్వీ వైద్య కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అదనపు వైద్య విద్య సంచాలకులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. రవి ప్రభు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. వైద్య విద్య, పరిశోధన, వైద్య సేవల్లో ఎస్వీ వైద్య కళాశాల మరింత ఉన్నత స్థాయికి చేరేందుకు సమష్టి కృషి అవసరమన్నారు. ప్రస్తుతం జాతీయ స్థాయి ర్యాంకింగ్లో 69వ స్థానంలో, రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలిచిన కళాశాలను భవిష్యత్తులో జాతీయ స్థాయిలో టాప్-10లో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. మనోహర్, ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీలాదేవి, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్. మూర్తి, డాక్టర్ ఏఎస్ కిరీటి తదితరులు పాల్గొన్నారు. వైద్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, భద్రతా, పారిశుద్ధ్య సిబ్బంది, పీఆర్వో వీరకిరణ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, సేవాభావంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మైత్రి ఫౌండేషన్‌కు 'ఉత్తమ ఎన్జీవో' పురస్కారం.



**మచిలీపట్నం ఆగష్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి** నవాజ సేవలో విశిష్ట సేవలు అందిస్తున్న మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్‌కు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 'ఉత్తమ ఎన్జీవో' పురస్కారాన్ని అందజేసింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ అవార్డును ప్రదానం చేశారు.రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్, ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా మైత్రి ఫౌండేషన్ ప్రతినిధులు ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కేసాని వేణుకుమార్, కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధికారి అనిల్, బృంద సభ్యుడు సుధీంద్రకుమార్ అవార్డును అందుకున్నారు.గత నాలుగేళ్లలో 900కు పైగా సేవా కార్యక్రమాలను నిర్వహించిన ఫౌండేషన్ అనాథలు, నిరుపేదలు, విద్యార్థులు, రోగులకు సహాయం చేయడంతో పాటు రక్తదాన శిబిరాలు, వైద్య సహాయం, ఆహార పంపిణీ, విద్యా ప్రోత్సాహం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు చేపట్టింది.అధ్యక్షుడు కె .వేణుకుమార్ మాట్లాడుతూ, ఈ పురస్కారం తమ సంస్థకు లభించిన గొప్ప గౌరవమని అన్నారు. అవార్డును దాతలు, సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, మీడియా ప్రతినిధులు, సహకరించిన ప్రజలందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



పెనుగంచిప్రోలు - ఆగస్టు 15( వార్త ప్రభ ) ఎన్టీఆర్ జిల్లా ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్ట్ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం లోని అన్ని గ్రామాల లో అంగన్వాడీ కేంద్రాలు నందు శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ పిల్లల యొక్క తల్లులతో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ కార్యకర్త ఎం .సువర్చల స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలానికి చిహ్నం మన జాతీయ జెండా అని పిల్లలకు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్య క్రమంలో ప్రీస్కూల్ పిల్లలు వారి తల్లిదండ్రులు అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ పాల్గొన్నారు...

## యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అమీర్ పేట, ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి అమీర్పేట్ యాదవ సంఘంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అమీర్పేట్లోని యాదవ సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికైన యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మరమోని శ్రీశైలం యాదవ్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు అందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సామరస్యం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో యాదవ సంఘం పెద్దలు, నాయకులు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేట లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అనుమసముద్రంపేట ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి ఏఎస్ పేట మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ పెంచల బాబు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పి ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో ఎంపీపీ బి పద్మజా రెడ్డి ఎం ఆర్ సి భవనంలో ఎంఈఓ ఎం జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని భాష ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి జాతీయ సమైక్యత ప్రజాసేవ విలువలను వివరించారు దేశ ప్రగతిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని ప్రజలకు నిజాయితీగా సేవలందించడం ద్వారా స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు అలాగే పోలీస్ స్టేషన్ హౌస్ కార్యాలయంలో ఎస్సై షేక్ జిలాని, బీసీ బాలుర హాస్టల్లో సంక్షేమ అధికారి షేక్ రియాజ్ ఠాగూర్ పాఠశాలలో కరస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణా రెడ్డి కే దొరస్వామి రెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సురేష్ ట్రాన్స్కో కార్యాలయంలో శ్రీనివాసులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ లక్ష్మీనరసింహ స్వామి డాక్టర్ జ్యోతి రాణి శ్రీ శక్తి భవన్లో ఏపీఎం పి సతీష్ కేజీబీవీ లో ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ దర్గాలో ఈవో మహమ్మద్ హుస్సేన్ లు జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు అలాగే మండలంలోని స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సచివాలయాల లో ఆయా గ్రామ కార్యదర్శులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు అలాగే హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు విద్యార్థులకు పెన్నులను అందజేశారు మండలంలోని అన్ని పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు చాక్లెట్లను పంచిపెట్టారు అలాగే ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు.

## స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్.



కీసర, దమ్మాయిగూడ, ఆగస్టు 15:(వార్తా ప్రభ)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ శనివారం మేడ్చల్ జిల్లా తిమ్మాయిపల్లి ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ కన్వెన్షన్ హాల్లో, ఆర్ జి కే కాలనీ రేషన్ షాప్ నెంబర్ 23 డీలర్ చంద్రకళ ఆధ్వర్యంలో ఆర్ జి కె కాలనీ వాసులకు స్మార్ట్ రేషన్ కార్డ్ లు అందజేసిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజ్, మరియు కీసర నాలుగవ డివిజన్ దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పరామారావు, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ మెడిసిన్ విభాగాధిపతి సంతోష్ కుమార్ కు ప్రశంసలు



కాకినాడ, ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విశిష్ట సేవలు అందించిన అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రశంసా పత్రాలను అందజేశారు. శనివారం పోలీసు క్రీడా మైదానంలో జరిగిన కార్యక్రమంలో జి.జి.హెచ్. మెడికల్ విభాగాధిపతి కె.సంతోష్ కుమార్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మెడిసిన్ విభాగంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆయన చేసిన కృషికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# శ్రీసిటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - తిరుపతి పరేడ్ లో శ్రీసిటీ శకటానికి ప్రధమ బహుమతి





తిరుపతి: ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి శ్రీసిటీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీసిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి.వి.శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది కవాతు ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులర్పిస్తూ, పారిశ్రామిక అభివృద్ధికి సురక్షితమైన, భద్రమైన వాతావరణం ఎంతో కీలకమని అన్నారు. శ్రీసిటీలో భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల భాగస్వాములు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ విభాగం ఏజీఎం రమేష్ స్వాగత ప్రసంగంతో ప్రారంభించగా, కస్టమర్ రిలేషన్స్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. వేడుకల్లో భాగంగా, కేటరింగ్ సంస్థకు చెందిన కుమారేశన్కు ప్రశంసా పురస్కారం అందజేశారు. అనారోగ్యానికి గురైన ఓ ఉద్యోగిని సకాలంలో ఆసుపత్రికి తరలించేందుకు ఆయన అందించిన సహాయాన్ని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. అదేవిధంగా, భద్రత, హౌస్కీపింగ్, ల్యాండ్స్కేపింగ్ విభాగాలకు చెందిన 35 మంది సిబ్బందితో పాటు స్థానిక పోలీసు సిబ్బందికి వారి ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. వేడుకల్లో పరిసర గ్రామాల ప్రజలు కోలాటం, సంప్రదాయ నృత్యాలు ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకోగా, శ్రీసిటీ కార్యక్రమాల ద్వారా నైపుణ్య శిక్షణ పొందుతున్న చెవిటి మరియు వినికిడి లోపం ఉన్న యువత ఇండియన్ సైన్ లాంగ్వేజ్ లో చేసిన జాతీయ గీతాలాపన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంకా శ్రీసిటీలోని పారిశ్రామిక సంస్థలు, విద్యా సంస్థల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో 17 ప్రభుత్వ పాఠశాలలు, 14 అంగన్వాడీ కేంద్రాలు కూడా భాగస్వామ్యమయ్యాయి. దేశభక్తి, సామాజిక బాధ్యత, సమగ్ర అభివృద్ధి స్ఫూర్తిని చాటుతూ జరిగిన ఈ వేడుకలు శ్రీసిటీ సమాజంలో ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేశాయి. శ్రీసిటీ శకటానికి ప్రథమ బహుమతి : తిరుపతిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్లో ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీసిటీ శకటానికి ప్రథమ బహుమతి దక్కింది. బహుమతిని అందజేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడంలో, భారీగా ఉపాధి అవకాశాలను కల్పించడంలో, ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడంలో శ్రీసిటీ పోషిస్తున్న కీలక పాత్రను ప్రశంసించారు. కాగా శ్రీసిటీలోని విభిన్న పారిశ్రామిక, తయారీ రంగాలను ప్రతిబింబించేలా శకటాన్ని రూపొందించారు. ఇందులో మెట్రో కోచ్, కోబెల్కో ఎస్కలేటర్, ఇసుజు కారు, ఎయిర్ కండిషనర్లు వంటి ఉత్పత్తుల నమూనాలను ప్రదర్శించారు. వీటి ద్వారా శ్రీసిటీలో విస్తరించిన వైవిధ్యభరితమైన తయారీ పర్యావరణ వ్యవస్థతో పాటు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి శ్రీసిటీ అందిస్తున్న తోడ్పాటును చాటిచెప్పారు. ప్రథమ బహుమతి సాధించినందుకు, జిల్లా పరిశ్రమల కేంద్రం మరియు శ్రీసిటీ బృందాన్ని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశ నిర్మాణంలో తమ వంతు పాత్రను మరింత బలోపేతం చేసేందుకు శ్రీసిటీ సమాజం, పరిశ్రమలు, భాగస్వాములు పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






తిరుపతి ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి: తిరుపతి గాంధీ రోడ్డులోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టిటిడి బోర్డు సభ్యులు జి. భానుప్రకాశ్ రెడ్డి, తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, ప్రముఖ న్యాయవాది అజయ్ కుమార్, ట్రస్ట్ డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ పి. రామచంద్రారెడ్డి, ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు వై.ఎస్. బాబు, గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం.ఆర్. భారతి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బైరాగిపట్టెడలోని డాక్టర్ డి. రామానాయుడు నగరపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.30 వేల విలువైన నోట్బుక్స్, స్టేషనరీని అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాటి నాయకులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజ సేవే లక్ష్యంగా ట్రస్ట్ ద్వారా నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ 101వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా ట్రస్ట్కు సేవలందించిన పలవల రామచంద్రారెడ్డి, వై.ఎస్. బాబు, బండి మధుసూదన్ రెడ్డి, రుద్రరాజు శ్రీదేవి, ఉదయగిరి కృష్ణమూర్తి, రుద్రరాజు అనురాధ తదితరులను అతిథులు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది, స్థానిక నాయకులు, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తా

### - నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం.జయకృష్ణ




తిరుపతి :ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా శనివారం జయకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. నగరపాలక సంస్థ కార్యాలయం కు కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులతోనే తిరుపతి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టానని, ఎంతో అదృష్టమని తెలిపారు. మునిసిపల్ విభాగంలో పనిచేయడం అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని అందరి సహకారంతో ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక టార్గెట్ పెట్టుకుని సమయపాలన పాటిస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల కొరకు నిరంతరం పని చేస్తామని తెలిపారు. నగర అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. మాజీ డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రామచంద్ర రెడ్డి, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసిపి లు పార్వతిప్రియ, మూర్తి, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, ఉద్యానవన శాఖధికారి హరికృష్ణ, మేనేజర్ హాసీమ్, పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కమిషనర్ కు అభినందనలు తెలిపారు.

## ఒక్క మొబైల్తో సినిమా ప్రయత్నం.

### యువత ప్రతిభను గుర్తించిన టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య.....

### ఎన్ ఎన్ బి టీమ్ "అర్జున్ - ఆదిత్య" పోస్టర్, ట్రైలర్ లాంచ్ చేసిన ఎస్ ఐ పైడీ బాబు, రత్తయ్య






కృత్తివెన్ను ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి యువతలోని సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ ఎన్ ఎన్ బి టీమ్ ఆధ్వర్యంలో రూపొందుతున్న "అర్జున్ -- ఆదిత్య: ఇద్దరు ప్రాణ స్నేహితుల కథ" షార్ట్ ఫిల్మ్ పోస్టర్, ట్రైలర్ను శనివారం తెలుగుదేశం కృత్తివెన్ను మండలం సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య, కృత్తివెన్ను ఎ స్ ఐ ఏ . పైడి బాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి లాంచ్ చేశారు. ఈ సందర్భంగా పిన్నెంటి రత్తయ్య మాట్లాడుతూ కేవలం ఒక్క మొబైల్తో షూటింగ్.. ఎడిటింగ్ కూడా ఈ ఎన్ ఎన్ బి టీమ్ యువత పూర్తి చెయ్యడం చాలా మంచి, గొప్ప విషయం అని మహా కూటమి నాయకుడిగా ఇలాంటి మట్టిలో మాణిక్యాలను ప్రోత్సాహించడం సంతోషంగా ఉందని ఎలాంటి ఖరీదైన కెమెరాలు భారీ సాంకేతిక పరికరాలు లేకుండా కేవలం ఒక మొబైల్ ఫోన్తోనే షూటింగ్ చేసి ఎడిటింగ్ కూడా పూర్తి చేసినట్లు ఎన్ ఎన్ బి టీమ్ తెలిపింది. కాబట్టి వీరికి ఎప్పుడు ఏవిధంగా సపోర్ట్ కావాలి అన్న నేను ఉంటానని నా పరిధిలో లేని విషయం అయితే మా ప్రియతమా శాసన సభ్యులు, మంచి వ్యక్తి, ఇ లాంటి టాలెంట్ గల యువత కు ప్రోత్సాహం అందించే విషయంలో ముందుండే మా నాయకులు కాగిత కృష్ణా ప్రసాద్ కు ఈ యువత ప్రతిభను వివరించి సపోర్ట్ తీసుకుంటామని కృత్తివెన్ను మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పిన్నెంటి రత్తయ్య అన్నారు. యువత తమలో ఉన్న ప్రతిభను గుర్తించి, అందుబాటులో ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని సృజనాత్మకంగా ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేసినట్లు టీమ్ తనకు చెప్పిన విషయం చెప్పగానే ఎంతో బిజీ షెడ్యూల్ లో ఉన్నాగాని ఫ్రెండ్లి పోలీస్ గా అర్ధరాత్రి సైతం సామాన్యులతో ఆత్మీయంగా మట్లాడే కృత్తివెన్ను ఎస్ ఐ పైడీ బాబు పోస్టర్, ట్రెయిలర్ లాంచ్ కు వచ్చి యువత ప్రయత్నం కు హృదయ పూర్వక అభినందనలు తెలపడం చాలా మంచి విషయమని త్వరలోనే పైడీ బాబు ప్రమోషన్ అందుకుని మళ్ళీ మన పెడన నియోజకవర్గంలో అయన సేవలు అందించే విధంగా తన ప్రయత్నం చేస్తానని పిన్నెంటి రత్తయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఏ . పైడి బాబు కీ టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య కు ఎన్ ఎన్ బి టీమ్ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ ఎన్ బి టీమ్ మాట్లాడుతూ ఆగస్టు 18న తమ తొలి ఎపిసోడ్"అర్జున్ - ఆదిత్య: ఇద్దరు ప్రాణ స్నేహితుల కథ" ను ఫిల్మ్ తరహాలో ఎపిసోడ్స్గా రూపొందిస్తున్నట్లు ఎన్ ఎన్ బి టీమ్ తెలిపింది. ఇందులో భాగంగా మొదటి ఎపిసోడ్ ఆగస్టు 18వ తేదీన యూట్యూబ్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఎన్ ఎన్ బి టీమ్ ప్రేక్షకులకు విజ్ఞప్తి చేసింది. యూట్యూబ్ లో "ఎస్ రాజు ఫిల్మ్స్ " అని టైప్ చేసి తమ ట్రైలర్ను వీక్షించాలని, అలాగే ఆగస్టు 18న మొదటి ఎపిసోడ్ను తప్పక వీక్షించి తమ టీమ్ను ఆదరించాలని కోరుకుంటున్నారు "మీ ఆదరణే మా బలం.. మీ ప్రోత్సాహమే మా విజయం" అని ఎన్ ఎన్ బి టీమ్ పేర్కొంది. స్టోరీ ౖ స్క్రీంప్లే ౖ కెమెరా ౖ ఎడిటింగ్ ౖ మ్యూజిక్ ౖ డైరెక్షన్ : నాగబాబు చేస్తున్నారు అని ఎస్ రాజు ఫిల్మ్స్ ౖ ఎన్ ఎన్ బి టీమ్ ప్రతినిధులు మీడియాకు తెలిపారు........



80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్. జవహర్ నగర్, ఆగస్టు 15:(వార్తా ప్రభ)

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తాం

### ఎమ్మెల్యే గాంధీ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు



శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా,సాంకేతికంగా బలోపేతం చేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని ప్రమిద కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగిన రంగారెడ్డి జిల్లా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు,ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి,ప్రకాశ్గౌడ్, శంకర్, యాదవ కోఆపరేటివ్ చైర్మన్ రఘునాథ్యాదవ్, కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. స్మార్ట్ కార్డులో క్యూఆర్ కోడ్తోపాటు కుటుంబ వివరాలను పొందుపరిచినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని,కొత్త కార్డుల కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేదలకు సన్నబియ్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా మరిన్ని రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## త్యాగదనుల.. ఆశయాలతో ముందుకు సాగుదాం.

### పండుగలా కెఎన్ఆర్ కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవం.

### మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.



జవహర్ నగర్, ఆగస్టు 15: (వార్తా ప్రభ)దేశం కోసం తన ప్రాణాలని పణంగా పెట్టిన త్యాగదనుల ఆశయాలతో ముందుకు సాగుదామని ప్రతి ఒక్కరు మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ లోని కేఎన్ఆర్ కాలనీలో గల నోబెల్ స్కూల్ సమీపంలో సామాజిక నాయకుడు రాజేష్ ఆధ్వర్యంలో శనివారం 300 మీటర్ల జాతీయ జెండా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ మేయర్ మేకల కావ్య హాజరై మాట్లాడుతూ యువకులు సమాజంలోనూ స్ఫూర్తి నింపే కార్యక్రమాలను చేయడం అభినందనీయమని అన్నారు. జాతీయ జెండాతో రోడ్డుపై వెళ్తుంటే ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. విద్యార్థులు చిన్నప్పటినుంచి మంచి మార్గంలో పయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండల ముదిరాజ్, జిట్టా శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ చారి, సంగీత రాజశేఖర్, పల్లపు రవి, భార్గవ్ రామ్, బాలరాజ్ పటేల్, ప్రసాద్, వెంకటేష్, నవీన్ గౌడ్, మహేష్, బాషా, దిలీప్, జక్కులభాస్కర్, పటేల్, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరి రామాయణ ప్రతిభా పోటీలలో స్టేట్ ర్యాంక్ సాధించిన నూజివీడు విద్యార్థిని




నూజివీడు ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి రా ష్ట్ర వ్యా ప్త ం గా నిర్వహించిన గోదావరి రామాయణ ప్రతిభా పరీక్షలలో నూజివీడు కు చెందిన శ్రీ వశిష్ట పాఠశాల సెవెంత్ క్లాస్ విద్యార్థిని బుడిపుటి దేవిక స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి, అందరి ప్రశంసలు పొందినట్లు పాఠశాల చైర్మన్ ఎం శ్రీకాంత్ తెలిపారు. ఆయన నూజివీడులో శనివారం మాట్లాడుతూ గత ఏడాది ప్రతి పా ఠ శా ల లో నిర్వహించిన గోదావరి రామాయణ ప్రతిభా పరీక్ష పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని దేవిక అద్భుత ప్రతిభ కనపరిచి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో బాల్యం పదిలంగా ఉంటుందన్నారు. విద్యార్థి దశలో చదువుతోపాటు క్రీడలు, భారతీయ సంస్కృతి సాంప్రదాయం, సృజనాత్మక శక్తి పెంపొందేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం తమ ప్రత్యేకతగా పేర్కొన్నారు. గోదావరి రామాయణ ప్రతిభా పోటీ పరీక్షలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన దేవికకు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం, నగదు పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు. దేవిక సాధించిన ఘనవిజయం వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల నిరంతర కృషి, ప్రధానంగా దేవిక పట్టుదల ఇమిడి ఉన్నాయన్నారు. దేవిక సాధించిన ఈ విజయం పాఠశాలకు ఎంతో గర్వకారణంగా పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ ఎల్ బుజ్జి బాబు, షేక్ వలి, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు దేవికను అభినందించారు.

## ప్రతి ఒక్కరు దేశ భక్తిని పెంపొందించుకోవాలి

-పిఎసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి

● కుంటముక్కల పిఎసిఎస్ లో ఘనంగా 'ఇండిపెండెన్స్ డే' వేడుకలు



**మైలవరం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** భారతదేశ పౌరులుగా ప్రతి ఒక్కరు దేశ భక్తిని పెంపొందించుకోవాలని జి.కొండూరు మండలం, కుంటముక్కల ది. ప్రాథమిక వ్యవసాయ సహకార ప్రాప్తి సంఘం చైర్పర్సన్ సుఖవాసి శ్రీహరి అన్నారు.పిఎసిఎస్ కార్యాలయంలో శనివారం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీహరి జాతీయ జెండా ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఫ్రీడమ్ ఫైటర్స్ చేసిన కృషి వల్ల మనకు స్వాతంత్ర్యం లభించిందని, ప్రపంచంలో మరే దేశానికి లేని యువశక్తి భారతదేశానికి ఉందన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులను గుర్తు చేసుకున్నారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు, పిఎసిఎస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జి.కొండూరు ఎంపీడీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఎగురవేసిన ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ






**జి.కొండూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.మండల పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ జాతీయ పతాకాన్ని ఎగురావేశారు. మహాత్ముల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులార్పించారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎంపీపీ కొనియాడారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్,జి.కొండూరు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని దేశం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడివో బొజ్జగాని శ్రీనివాసరావు,ఎంఈవో-2 వీరాస్వామి, మండల పరిషత్ కార్యాలయ ఏఓ ఈశ్వరి దేవి,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది,ఏపివో భాస్కర్, విబిజి రామ్ జి సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యయులు, విద్యార్థులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం పోలవరం గ్రామం కారుపర్తి సుబ్బారావు జ్ఞాపకార్థం వారి భార్య లక్ష్మి కుమారులు పోలవరం మల్లవో లు కప్పలదొడ్డి పెడన ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి ప్రథమ ద్వితీయ మార్కులు సాధించిన విద్యార్థులకు శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం సైకిళ్ళు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పోలవరం మాజీ సర్పంచ్ కారుపర్తి శ్రీనివాసరావు పెడన ప్రముఖులు బొడ్డు రామ్మూర్తి బల్ల ప్రసాద్ ఊటుకూరి శ్రీగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు యక్కల శ్యామల య్య పాల్గొన్నారు

## అన్నదానం కు 50 వేలు విరాళం..



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు పెనుగంచిప్రోలుకు చెందిన కెనడా దేశంలో ఉంటున్న ఎన్ఆర్ఐ గింజుపల్లి శ్రీకాంత్ మౌనిక దంపతులు వారి పిల్లలు ఆద్య, అక్షర పేర్లు పై శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయకార్యనిర్వాహణాధికారి శివకుమార్ సూచన ల ప్రకారం 50 వేల రూపాయలు విరాళంగా ఆన్లైన్ ద్వారా ఇచ్చినారు.వారి పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించిన్నారు..

## మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

● కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న న్యాయమూర్తి యస్. వాసుదేవన్ ...



**గుడివాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) శ్రీ యస్. వాసుదేవన్ అన్నారు. ముం దుగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఏలూరు రోడ్ లోని కోర్టు బిల్డింగ్ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే ప్రిన్సిపల్ సివిల్ డివిజన్ (జూనియర్ డివిజన్) శ్రీమతి పి. గాయత్రి గార్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు స్టాఫ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో..** స్థానిక రాజేంద్రనగర్ ఎనిమిదో లైన్లో ఉన్న రోటరీ భవన్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. రోటరీ సీనియర్ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయుడు పర్వతనేని చంద్రశేఖర్ జండా వందనాన్ని నిర్వహించారు. తరువాత వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ క్రమంలో రోటరీ పూర్వాధ్యక్షులు సిహెచ్ సూర్యచంద్రం జన్మదిన వేడుకలు నేపథ్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ది లారీ ఓనర్స్ & ట్రాన్స్‌పోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..**80 వ స్వతంత్ర దినోత్సవం జండా వందనం కార్యక్రమం లారీ స్టాండ్ లో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా లారీ స్టాండ్ అభివృద్ధికి 15 లక్షలు విరాళం ఇచ్చిన లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు ఉప్పలపాటి గణపతి రావుని స్టాండ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ ప్రెసిడెంట్ అడుసుమిల్లి శ్రీనివాస్‌ని సంఘ పెద్దలు లారీ ఓనర్స్ ఘనంగా సన్మానం చేసినారు. ఈకార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు జొన్నలగడ్డ నాగభూషణం, సుంకర గాంధీ, గుత్తా చంటి, సెక్రటరీ డి సాయిబాబు, ఆర్ ప్రసాద్, సంఘ సభ్యులు, లారీ ఓనర్స్ పాల్గొన్నారు.

**జనసేన పార్టీ కార్యాలయంలో..** 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గుడివాడ జనసేన పార్టీ కార్యాలయం నందు ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు కొదమల గంగాధరరావు, మజ్జి శ్రీనివాసరావు, సాయన రాజేష్, ఇంటూరి గజేంద్ర, సుంకర వెంకట్, జన్యావుల కిరణ్, షేక్ నాగుర్ బాషా, షేక్ మీరా షరీఫ్, షేక్ సుభాని, వెంకటేష్, దాసరి మహేష్, సిహెచ్ రాజా, తోట వెంకటేష్, సురేష్, గుండా మహేష్, సాయి పవన్, లోయ రాజా, కాకి బాబ్జి, వీర మహిళలు గేదల కళ్యాణి, కనకదుర్గ, శిరీషా, నాగ మణి, నాగ రాణి, కె విజయ తదితరులు పాల్గొన్నారు.

**వాసవి క్లబ్ వనిత విదర్భపురి ఆధ్వర్యంలో..** ఎస్‌పిఎస్ మున్సిపల్ హై స్కూల్ నందు వాసవి క్లబ్ వనిత విదర్భపురి ఆధ్వర్యంలో జండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెడ్మాస్టర్ ఇందూరి శ్రీనివాసరావు, డ్రిల్ మాస్టర్ వై కిరణ్ కుమార్ ఎన్సిసి విద్యార్థులు, స్కూల్ కమిటీ చైర్మన్ తేలు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ ద్వారక వాసవి క్లబ్ వనిత వీధర్మపురి ఫాస్ట్ గవర్నర్ తాత రజిని పాల్గొని చక్కటి ఉపన్యాసం ఇచ్చి చక్కటి గీతాన్ని పాడినారు. క్లబ్బు అధ్యక్షురాలు వేముల అనసూయ, వైస్ ప్రెసిడెంట్ వరద రజనీ కార్యదర్శి దివ్వెల ఉషారాణి లు పాల్గొన్నారు.

**మానవతా సంస్థ కార్యాలయంలో.. :** గుడివాడ మానవతా సంస్థ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అధ్యక్షురాలు నందమూరి పద్మజ చే జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పున్నమినేని వేణుగోపాలరావు సెక్రెటరీ చింతలూరి సత్యనారాయణ జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ కన్వీనర్ ఉప్పలపాటి మారుతి ప్రసాద్ డైరెక్టర్ పి న్నమనేని రామ చంద్ర రావు కార్యవర్గ సభ్యులు చలువాది మోహనరావు బొగ్గవరపు తిరుత్తయ్య కొమ్ము వెంకటేశ్వర్లు మరదని వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు కోన రామారావు సూరిబాబు హాజరైనారు.

## చేవెంద్ర జడ్పీ హైస్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**పెడన,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పెడన మండలం చేవెంద్ర జడ్పీహైస్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిశే కరుణానిధి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు..జాతీయ పతాకాన్ని పాఠశాల చైర్మన్ అడపా వరలక్ష్మి ఎగురవేశారు. ఈ సందర్భంగా అలాగే విద్యార్థులు స్వాతంత్ర్య సమర వీరులను స్మరిస్తూ కొన్ని గీతాలు ఆలపించారు.మరి కొన్ని పాటలకు నృత్యాభినయం చేశారు.గత సంవత్సరంలో ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రథమ ద్వితీయ స్థానాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నలభై తొమ్మిదివేల ఐదువందల రూపాయలు పదవ తరగతిలో మొదటి స్థానం పొందిన గొర్ల శ్రావణి కి పదివేలు రెండోవ స్థానం పొందిన అడపా నవ్య శ్రీ కి ఐదువేలు మూడోవ స్థానం పొందిన బొబ్బరపల్లి వాసవి కి మూడువేల రూపాయలు వెరసి అరవై ఏడువేల ఐదువందల రూపాయలు గ్రామ పెద్దలు అంకెం హరినాథబాబు విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందచేయడం జరిగింది. ఆయా విద్యార్థుల తల్లులకు పాఠశాలలో వంట చేయు వారికి ఆయాలకు ఇరవై ఐదువేల రూపాయలు ఖరీదు చేసే చీరలను కూడా వారు వితరణ చేశారు. పదవ తరగతి తెలుగు సబ్జెక్టులో తొంబై ఐదు మార్కులు పైబడి సాధించిన ఆరుగురు విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు బసవేశ్వరరావు చేతి గడియారాలను బహూకరించారు. లెక్కలు సబ్జెక్టులో తొంబై మార్కులు పైబడి సాధించిన నలుగురు విద్యార్థులకు లెక్కలు ఉపాధ్యాయులు మణి కుమార్ కాలేజ్ బ్యాగ్స్ బహూకరించారు. అలాగే హిందీ సబ్జెక్టులో తొంబై మార్కులు పైబడి సాధించిన నలుగురు విద్యార్థులకు హిందీ ఉపాధ్యాయిని ఆదిరాజు దుర్గ కూడా బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు భట్ట కోట సురేష్ లడ్డు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు అర్జా వెంకట నగేష్ పి ఏ సి ఎస్ ఛైర్మెన్ అంకెం పమిడేశ్వరరావు అంకెం చిన సుబ్బారావు నల్లమోతు కుటుంబరావు ఉచ్చుల భాస్కరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## గురువులు పాఠాలు బోధించేవి శ్రద్ధగా వింటే ఉన్నత స్థాయిలో ఉంటారు

--గుడివాడ డి. ఎస్. పి. పాలా శ్రీనివాస్



**గుడివాడ, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** గురువులుపాఠాలు బోధించే సమయంలో శ్రద్ధగా వింటే పరీక్షల్లో రాణిస్తారాని గుడివాడ డి. ఎస్. పి. పాలా శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక ఆడుసుమిల్లి గోపాలకృష్ణయ్య మునిసిపల్ హైస్కూల్ లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్గీయ పామర్తి హరినారాయణ చారిటబుల్ ట్రస్ట్ పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్, నగదును అందించిన అనంతరం మాట్లాడారు. చదువులో రాణించిన ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిలో ఉంటారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ప్రతి ఒక్కరు ప్రయివేటు పాఠశాలలో చదువుకున్న వారితో ధీటుగా రానిస్తున్నారని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థిని డాక్టర్ పామర్తి లీలావతి తన తండ్రి పేరిట విద్యార్థులను మెడల్స్, సర్టిఫికెట్, నగదు ఇచ్చి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా విభాగపు రాష్ట్ర అధ్యక్షురాలు, పాఠశాల పూర్వ విద్యార్థిని డాక్టర్ పామర్తి లీలావతి మాట్లాడుతూ తాము పాఠశాలలో అల్లరి పిల్లల బ్యాచ్ అని, తమ గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత స్థాయిలో ఉన్నామని, మీరుకూడా చక్కగా చదివి ఉన్నత స్థాయిలో నిలవాలన్నారు. ప్రతజీ ఏటా ముగ్గురికి ప్రోత్సాహక బహుమతి ఇస్తున్నానని, ఎక్కువ మంది పోటీపడి చదివి ప్రథమ, ద్వీతీయ, తృతీయ స్థానాలు సాడిస్తే అంతమందికి ప్రోత్సాహక బహుమతులు ఇస్తానని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో గత ఏడాదికంటే ఈఏడాది ప్రతి సబ్జెక్టులో అత్యధిక మార్కులు సాధించారని, దీనికి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల కృషి అన్నారు. కార్యక్రమంలో పలువురు పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెడన మండల విద్యాశాఖ లో రెండు పోస్ట్ లకు నోటిఫికేషన్ జారీ



**పెడన,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కృష్ణాజిల్లాలోని గవర్నమెంట్ ఎంపీపీ జడ్పీపీ మున్సిపాలిటీ పాఠశాలలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించుటకు నోటిఫికేషన్ జారీ చేసారు పెడన మండలంలో రెండు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులు కేటాయించబడినట్లు మండల విద్యాశాఖ అధికారి సలోమి తెలిపారు. అందులో బట్ట మోహన్ రావు హైమావతి జడ్పి.హెచ్.ఎస్ తోటమూల జడ్పి.హెచ్.ఎస్ కొంకేపూడి. ఈ రెండు పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తును మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఈ నెల 21 సాయంత్రం లోపు పెడనలో అందించాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక సంబంధించి జిల్లాస్థాయిలో కలెక్టర్ జిల్లా విద్యాశాఖఅధికారి మరియు డైట్ ప్రిన్సిపల్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ లతో ఏర్పడిన కమిటీ ద్వారా అభ్యర్థుల నియామకం జరుగుతుందన్నారు. అభ్యర్థుల ఎంపికలో అకడమిక్ ప్రొఫెషనల్ అర్హతలకు సంబంధించిన మెరిట్ కు 75:25 నిష్పత్తి లో వెయిటేజ్ ఇవ్వబడుతుంది. సంబంధిత గ్రామం మండలానికి చెందిన స్థానిక అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ముందు ప్రాధాన్యత ఇవ్వబడును.టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో సంబంధిత పోస్టులో అకడమిక్ మరియు ప్రొఫెషనల్ అర్హతలు కలిగిన అభ్యర్థులను లకు నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. గౌరవ వేతనం ప్రతి నెలకు రూ 12,500 వివరములకు పెడన మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ను సంప్రదించవలెనని తెలిపారు.

## నందిగామ లో ఏవిఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**పెడన,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పెడన మండలం నందిగామ హైస్కూల్లో శనివారం నాడు విద్యార్థులకు పుస్తకాలు జామెంట్రీ బాక్స్ లు పంపిణీ జరిగింది.నందిగామ హైస్కూల్ తోపాటు దావోజి పాలెం ప్రాథమిక పాఠశాల నందిగామ ప్రాథమిక పాఠశాల గ్రామానికి చెందిన మొత్తం 200 మంది విద్యార్థులకు పుస్తకాలతో పాటు స్కాలర్షిప్ లు కూడా అందించారు. దావోజిపాలెం ప్రముఖులు దివంగత న్యాయవాదులు అంకెం వెంకటపతి అంకెం వరప్రసాద్ అంకెంరామ కోటేశ్వరావు ఆర్ టీ ఓ అంకెం రాజారాంమోహన్ రావు ల స్మారకార్థం ఏర్పాటు చేసిన ఏ వి ఆర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మజారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో అంకెం మురళీధర్ అంకెం అమలేష్ కుమారి ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. గత పది సంవత్సరాల నుంచి సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మురళీధర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అంకెం శివాజీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా 80 వ సంవత్సర స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**గుడివాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శ్యాంబాబు,గుడివాడ సేవకుల ఆధ్వర్యంలో 80వ సంవత్సర స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో పట్టణ దైవ సేవకులు భారతదేశం ఆంధ్ర ప్రదేశ్ గుడివాడ నాయకుల ప్రజల క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం గుడివాడలోని మమతా వృద్ధాశ్రమం, శాంతి వృద్ధాశ్రమం, మందపాడు లోని నైట్ షెల్టర్ లో దేవుని సేవకులు స్వీట్స్ పంపిణీ చేసి వృద్ధులను పరామర్శించి వారి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎఫ్ఫతా ప్రార్థనా మందిరము వద్ద బిషప్ అప్పికట్ల జాషువా తో కలిసి భారత దేశ జెండాను ఆవిష్కరించారు. తదుపరి సేవకులు దేశ స్వాతంత్రం ఎలా వచ్చిందో నాయకులు ఎలా త్యాగాలు చేశారో ప్రత్యేక సందేశాలను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ దైవజనులు బర్నబాస్ సజ్జా,రెవ.జిఏ.శేఖర్,డా నేలపాటి సామేలు సీనియర్ అడ్వకేట్ చిలుకోటి రాజేంద్రప్రసాద్, పాస్టర్స్ జి.యేహేజ్కేలు,సత్యం, సునీల్ కుమార్ ఎలిషా సత్య కుమార్, సువార్త రాజు సామేలు, ఏసు పాదం,రత్నం, విలియమ్స్ గుడివాడ నందివాడ పెదపారుపూడి పలువురు దైవజనులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పురస్కారాలు



శ్రీ భీమేశ్వరస్వామి గ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణాధికారి (ఈ.వో.) కందుల వేణుగోపాలరావు..



తమిరిశ గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వణాధికారి పోలవరపు వెంకట మురళీ..

**గుడివాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బందరు పరేడ్ గ్రౌండ్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది వేడుకల్లో భాగంగా విధినిర్వహణలో ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణా ఇన్‌చార్జి కలెక్టర్ తదితరులు అందజేశారు.

## మహానుభావుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మత్తి సాంబశివరావు అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆవరణలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తి సాంబశివరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, కోశాధికారి మత్తి రాంబాబు, కలపాల రంగారావు, కల్లేపల్లి నారాయణరావు, తుమ్మల నారాయణరావు, మాకినేని శ్రీనివాసరావు, నండూరి శర్మ, బోయపాటి పూర్ణచంద్రరావు, ప్రసాద్, తమిరి రమేష్, చలసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ కు పురస్కారం



**కాకినాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో డిప్యూటీ కలెక్టరుగా విధులు నిర్వహిస్తున్న ఎన్.శ్రీధర్ సేవలకు గాను విశిష్ట సేవా పురస్కారం లభించింది.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాకినాడ పోలీసు పెరేడ్ గ్రౌండు నందు శనివారం జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టరు ఎం.ఎన్. హారేంధిర ప్రసాద్ చేతుల మీదుగా శ్రీధర్ కు విశిష్ట సేవా పురస్కారం అందజేసారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో చేసి కృషిని కలెక్టరు అభినందించారు.విశిష్ట సేవా పురస్కారం అందుకున్న ఆయనకు పలువురు జిల్లా అధికారులు, సూపరింటెండెంట్,జిజిహెచ్ సిబ్బంది, తదితరులు అభినందనలు తెలిపారు.

# విజయవాడలో పండుగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

● వివిధ ప్రభుత్వ విభాగాల శకటాలు ప్రదర్శన ● అందరినీ అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ● విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు అందించిన మంత్రి లోకేష్






**విజయవాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విద్య, ఐటీ శాఖల మంత్రి హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం వివిధ ప్రభుత్వ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విన్యాసాలు ప్రతిఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ముందుగా పోలీస్, హోంగార్డ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, గర్ల్స్, జీఎన్ ఎమ్, యూత్ రెడ్ క్రాస్, మై భారత్, యూత్ టైం బ్యాంక్ కంటిజెంట్ మంత్రి నారా లోకేష్ కు గౌరవ వందనం సమర్పించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

అనంతరం రాష్ట్ర ప్రగతిని సూచిస్తూ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శకటాలు ప్రదర్శించారు. శ్రీకనకదుర్గ అమ్మవారి శకటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శకటం, పంచాయతీ రాజ్ శాఖ శకటం, గ్రామీణాభివృద్ధి శకటం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ- జలవనరుల శాఖ శకటం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటం, వ్యవసాయ శాఖ శకటం, పశుసంవర్ధక, ఉద్యానశాఖ, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం శకటం, పౌరసరఫరాల శాఖ శకటం, పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష శకటం, వైద్య, ఆరోగ్యశాఖ శకటం, రవాణశాఖ శకటం, పరిశ్రమల శాఖ శకటం, అటవీశాఖ శకటం, విజయవాడ నగరపాలక సంస్థ శకటం, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డ్రోన్ నిఘా శకటం ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ విన్యాసాలు ప్రతిఒక్కరినీ అలరించాయి. వివిధ ప్రభుత్వ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి మంత్రి నారా లోకేష్ పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ క్రీడా వేడుకలు



**తిరుపతి,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, తిరుపతి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కె.వి.ఎస్ క్రికెట్ గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ క్రీడా సంబరాల్లో మొత్తం 9 జట్లు పాల్గొన్నాయి.హోరాహోరీగా సాగిన ఈ పోటీలలో అడ్వకేట్ మల్లికార్జున రావు జట్టు మరియు అడ్వకేట్ విద్యానాథ్ రెడ్డి జట్టు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అడ్వకేట్ మల్లికార్జున రావు జట్టు 19.3 ఓవర్లలో 164 పరుగులు సాధించి విజేతగా నిలిచింది. క్రికెట్‌తో పాటు నిర్వహించిన అన్ని ఇండోర్ మరియు అవుట్‌డోర్ క్రీడలలో గెలుపొందిన విజేతలకు మరియు రన్నరప్‌లకు గౌరవ న్యాయమూర్తులు, 3వ ఏడీజే శ్రీ గురునాథ్ గారు, 10వ ఏడీజే శ్రీ కృష్ణన్ కుట్టి గారు మరియు ఇతర న్యాయమూర్తులు ట్రోఫీలను బహూకరించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు, ఫైనలిస్టులైన అడ్వకేట్ మల్లికార్జున రావు మరియు విద్యానాథ్ రెడ్డి జట్లను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఈ క్రీడా వేడుకలను ఎంతో విజయవంతంగా నిర్వహించిన బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. గోపీచంద్, సెక్రటరీ విద్యానాథ్ రెడ్డి, స్పోర్ట్స్ చైర్మన్ ఎ.కె. శివ, మరియు స్పోర్ట్స్ సెక్రటరీలు ఎం.వి. మోహన్ రావు, నిరంజన్, యువరాజ్ ని న్యాయమూర్తులు ప్రశంసించారు. ఈ క్రీడా వేడుకలలో న్యాయవాదులందరూ విశేషంగా పాల్గొని, ఒక పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న తుమ్మలపల్లి



**కంకిపాడు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా,మచిలీపట్నంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణా జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసులు గౌరవ వందన స్వీకరించి. అనంతరం జిల్లాలు ప్రభుత్వ కార్యాలయంలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, పలు సేవా రంగాల్లో సేవలు అందించిన వారిని గుర్తించి అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. దీనిలో భాగంగా కృష్ణా జిల్లా టిడిపి అధికారి ప్రతినిధి డాక్యుమెంట్ రైటర్ సంఘం ప్రతినిధులు తుమ్మలపల్లి హరికృష్ణన చేసిన సేవలను గుర్తించి మంత్రి కొల్లు రవీంద్ర శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి హరికృష్ణ ఆనందం వ్యక్తం చేస్తూ, నాపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు.

# మయూరి శ్యామ్ కు ప్రభుత్వ ప్రశంసా పత్రం



**గూడూరు, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 80 వ స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా గూడూరు మరియు పరిసర ప్రాంతాల్లో శ్రీకృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బండి శ్యామసుందరరావు అలియాస్ మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మరియు గూడూరు డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి యం. అరుణ కుమారి చేతులు మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించడమైనది.

# టి జె పి ఎస్ కళాశాల లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గుంటూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి ఎస్ కళాశాల(స్వయం ప్రతి పత్తి )లో ఈరోజు 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి .వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కె.వి బ్రహ్మం ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ ఏకమై ధన, మాన,ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని, వాళ్లు తెచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని, వ్యవసాయం, విద్య, వైద్యం, టెక్నాలజీ రంగాలలో మన దేశం ప్రపంచ స్థాయిలో మొదటి వరుసలో నిలుస్తుందని చెప్పారు.ముఖ్యంగా నేటి తరం యువత దేశభక్తి,మాతృభక్తి, సమాజభక్తి పెంపొందించుకోవాలని, అటువంటప్పుడే మహనీయుల త్యాగాలకు ఫలితం ఉంటుందని, మనమందరం వారికిచ్చే నిజమైన నివాళులు మన ఐక్యతని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి పూరకమైన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ దేశభక్తి భావంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ కృష్ణానంద్, వైస్ ప్రిన్సిపల్ ఏ భాను మురళీధర్, గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జెవి సుధీర్ కుమార్, మేజర్ పి కుమార్ రాజా, క్యాంపస్ ఇంటర్మీడియట్ ఇంచార్జ్ జి సురేష్ కుమార్, వ్యాయామ అధ్యాపకులు టి వాసుదేవరావు, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన అథ్లెట్ గోవింద్ రాజు సాహస యాత్ర

● ఇండిపెండెన్స్ డే సందర్భంగా అల్ట్రా రన్ & సైక్లింగ్ ● 160 కిలో మీటర్ల మేర సాగిన రన్ & సైక్లింగ్ ● మచిలీపట్నం నుండి విజయవాడకు 80 కి.మీల రన్ ● విజయవాడ నుండి మచిలీపట్నంకు 80 కి.మీల సైక్లింగ్ ● మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న గోవింద్ రాజు




**మచిలీపట్నం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ప్రముఖ అథ్లెట్, జాతీయ మోడర్న్ పెంటథ్లాన్ జాతీయ క్రీడాకారుడు గోవింద్ రాజు కొక్కిరిపాటి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ను సొంతం చేసుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోవింద్ రాజు 160 కిలో మీటర్ల అల్ట్రాన్ ఫ్రీడమ్ ట్రిబ్యూట్ (రన్ & సైక్లింగ్) చేపట్టారు. ఈ రన్ & సైక్లింగ్ ను రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం రాత్రి జెండా ఊపి ప్రారంభించారు. మచిలీపట్నం నుండి విజయవాడ, తిరిగి విజయవాడ నుండి మచిలీపట్నం వరకు ఈ సాహస యాత్ర సాగింది. 14గంటల 50 ని.ల వ్యవధిలో రన్ & సైక్లింగ్ పూర్తి చేసిన గోవింద్ రాజు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ను శనివారం జిల్లా కేంద్రం మచిలీపట్నంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన మంత్రి కొల్లు రవీంద్ర, ఇన్ ఛార్జ్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా అందుకు న్నారు. అలాగే జిల్లా అధికార యంత్రాంగం తరపున ప్రశంసా పత్రాన్ని మంత్రి అందజేశారు. గోవింద్ రాజుకు ఇతోధికంగా ప్రోత్సహించిన జిల్లా స్పోర్ట్స్ అధికారిణి ఝాన్సీని కూడా మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ నవీన్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండటంతోపాటు ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ప్రజలకు సందేశాన్ని ఇస్తూ గోవింద్ రాజు చేపట్టిన ఈ సాహస యాత్రను పలువురు అభినందించారు. మంత్రి రవీంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ గోవింద్ రాజుతో కలిసి కొంత మేర రన్ చేయడం విశేషం. అలాగే రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు డా. హసీమ్ బేగ్ తోపాటు స్పోర్ట్స్ అథారిటీ నుండి కోచ్ లు, క్రీడాకారులు గోవింద్ రాజుకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. గోవింద్ రాజును ప్రోత్సహిస్తూ వారు కూడా రన్ & సైక్లింగ్ చేయడం విశేషం.

# స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలు మరువలేనివి

● పిఎసిఎస్ చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు
● జి.కొండూరు పిఎసిఎస్ లో ఘనంగా 'ఇండిపెండెన్స్ డే' వేడుకలు




**జి.కొండూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలు మరువలేనివని జి.కొండూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు అన్నారు.పిఎసిఎస్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం కోసం ఎంతోమంది మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు చందా మరియమ్మ, అత్తి సుమలత, సొసైటీ సెక్రటరీ వి.నాగరాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), పటాపంచల నరసింహారావు, కందుల విశ్వ కుమార్, బూరుసు శివ, చందా చిన నాగయ్య, బడుగు రమేష్ (బుజ్జిబాబు), బెజవాడ గణపతి, షేక్. రంగావాలి, బేతపూడి ఏసు, వెంకటస్వామి, పజ్జూరు జగన్, మండాది కోటేశ్వరరావు,పల్లా గాబ్రియేలు,వేల్పుల నాగరత్నం,పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ శాసన సభ్యులు కాగిత వెంకట్రావు కళా వేదిక ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణా ప్రసాద్..



**కృత్తివెన్ను,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** మండలంలోని చినగొల్లపాలెం గ్రామంలో గల రాళ్లరేవు హై స్కూల్ నందు శనివారం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహం పూజలు చేసి మువ్వన్నెల జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర సమరయోధులు అయిన మహాత్మా గాంధీ భారతదేశ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ సర్వేపల్లి రాధాకృష్ణ మాజీ ప్రధానమంత్రి జువహర్ లాల్ నెహ్రు వంటి నాయకులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాజీ శాసన సభ్యులు స్వర్గీయ కాగిత వెంకట్రావు కళా వేదికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరు అయిన పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ హాజరు అయ్యి మహా కూటమి నాయకులతో కలిసి కళా వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణా ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం చెయ్యాలని కోరిన మండల టీడీపీ ఉపాధ్యక్షులు సూరగాని బ్రమ్మం కోరిక పై వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం పనులు ప్రారంభించెందుకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. కృత్తివెన్ను మండల టీడీపీ అధ్యక్షులు నాగిడి చెన్నకేశవులు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు సూరగాని బ్రమ్మం, గుడిదిబ్బ శివాలయం చైర్మన్ చేకూరి వెంకట్రావు, టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కూనసాని చిన్న డీసీ చైర్మన్ బొర్రా కాశీ విద్యాశాఖ అధికారులు స్కూల్ హెచ్ ఎం రాజ్యలక్ష్మి, ఎస్ ఎం సి చైర్మన్ మురళి, ఎస్ ఎం సి వైస్ చైర్మన్ గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు పరమేశ్వరరావు కొక్కిలిగడ్డ బాపూజీ, సాధనల బాబ్జి సందు బుజ్జి రేవు సాంబశివరావు మల్లవోలు జవహర్ నడకుదిటి విరరాజు మల్లువోలు హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం జనసేనపార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండా ఎగురవేసిన నియోజకవర్గ ఇంచార్జీ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)




**మైలవరంఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక జనసేనపార్టీ కార్యాలయం లో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనం గా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేనపార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) హాజరయ్యారు.ఈ సందర్భంగా అక్కల గాంధీ జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా మహనీయుల త్యాగాలను కొనియాడారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ,మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,మైలవరం టౌన్ అధ్యక్షులు గజరావు శ్రీనివాసరావు, మైలవరం మండల ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్, మైలవరం టౌన్ ఉపాధ్యక్షులు జి.వి.రవితేజ, చంద్రగూడెం గ్రామ అధ్యక్షులు ఆయించ శివరాం ప్రసాద్,చంద్రగూడెం పి ఏ సి ఎస్ డైరెక్టర్ ప్రత్తి తిరుపతిరావు,కూసుమంచి కిరణ్ కుమార్, గుర్రాజుపాలెం గ్రామ అధ్యక్షులు మెరుగు నాగేశ్వరరావు(నాని),శీలం కృష్ణ మూర్తి,కందుల సాంబయ్య,రాయుడు నాగరాజు,మత్తి హరిక్రిష్ణ, చంద్రాల మురళి కృష్ణ,తోట మాధవరావు, కడియం రామయ్య,శీలం సుబ్బారావు,వీర్ల పౌల్ రాజ్,మాదాసు సుబ్బారావు జనసైనికులు కె.కల్యాణ్,పెద్దరపు శ్రీ సాయి కృష్ణ,తమ్మంద్రు నవీన్,వీరమహిళల దద్దనాల చంద్రకళ, మురళీ కృష్ణ,గంటా శ్రీనివాస్ బీజేపీ నాయకులు శ్రీనివాసరావు, వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టా వేణు బాబు మాస్ అప్పీరెన్స్ కు కేరాఫ్ అడ్రస్



**విస్సన్నపేట,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో బీసీ ఓసి రిజర్వేషన్లు ఏది వచ్చిన అధిష్టానం ఆదేశిస్తే విస్సన్నపేట మండలం ఎంపీపీ లేదా కొండపర్వ సర్పంచ్ స్థానాలకు మాజీ మండల టిడిపి అధ్యక్షులు మట్టా వేణుబాబు కుటుంబం నుండి పోటీ చేసే అవకాశం ఉంటుందని బీసీ వర్గాలలో మౌత్ పబ్లిసిటీగా వైరల్ అవుతుంది. తెలుగుదేశం పార్టీ మద్దతు మరియు మండలంలో తమ గౌడ సామా జిక వర్గం తో పాటు కులమత రాజకీయాలకు అతీతంగా పలు గ్రామా లలో పెద్దల పరిచయాలు నాడు జడ్పిటిసి స్థానాన్ని తమ మాతృమూర్తిని అభ్యర్థిగా నిలిపి విజేతగా నిలవడం జరిగింది. మట్టా వేణు బాబు బీసీ వర్గాలకు మాస్ అపీరియన్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచినట్లు సర్వత్ర వినిపిస్తుంది.పోల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవం కలిగిన సైపాలజిస్టులు తమ బృందాన్ని అన్ని జిల్లాలలో పలు గ్రామాలకు పంపి ఎన్నికల ముందు అన్ని వర్గాల అభిప్రాయ సేకరణ చేసి పలనా పార్టీ గెలిచే అవకాశం ఉంటుందని లైవ్ డిబేట్ లు పెట్టిన సమయంలో కూడా తెలంగాణలో ఆంధ్రాలో రెండు మూడు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి ఏ రాజకీయ పార్టీకి అనుకూలత ఉన్నది అనే అంశంపై ఏ లెక్కలు లేకుండానే తాను సింగిల్ గా పర్యటించి గెలుపు లెక్కలు చెప్పిన అపర చాణిక్యునిగా ఆయన పేరు తెచ్చుకోవడం జరిగింది. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి టీం వర్క్ చేసి కూడా సేకంచలేని సమాచా రాన్ని సైతం ఆయన ఒక్కడే పేపర్ పెన్ కంప్యూటర్లతో పని లేకుండా చెప్పటం తో ఫలితాలు వచ్చిన తర్వాత అవాక్కు కావడం పరిసర ప్రాంతా వాసుల వంతు అయినది. పోల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవం కలిగిన వేణు బాబు విసన్నపేట ఒకటవ సెగ్మెంట్ వైరి వర్గంలో ఎవరిని నిలిపిన గెలిచేది టిడిపి అభ్యర్థి అనేది ఎంత సత్యమో అదేవిధంగా కూటమి ప్రభుత్వ పాలన అందిస్తున్న పథకాలు అందుకుంటున్న ఆడపడుచులు స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా అత్యధిక శాతం ఓటు వేసి గెలిపించే అవకాశం ఉంటుందని ఇప్పటికే ఒక అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. అధిష్టానం ఆదేశిస్తే దేనికైనా పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## ఏసీపీ పి.రామచంద్రరావు కి ఉత్తమ ప్రతిభా పురస్కార్ అవార్డు

**మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న మైలవరం డివిజన్ ఏసీపీ పి.రామచంద్రరావు**



**మైలవరం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి:**విధి నిర్వహణలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న మైలవరం డివిజన్ ఏసీపీ పి.రామచంద్రరావు కు ఉత్తమ ప్రతిభా పురస్కార్ అవార్డు లభించింది.80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు కు మైలవరం ఏసీపీ పి.రామచంద్రరావు ఎంపికయ్యారు.ఈ నెల 15వ తేదీ శనివారం విజయవాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా ఉత్తమ సేవా పురస్కార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నా రు.విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు నిరంతరం కృషి చేస్తున్న ఏసీపీ రామచంద్రరావు కు ఈ అవార్డు ఒక గొప్ప గుర్తింపుగా నిలిచింది.సమర్థవంతమైన నాయకత్వం మరియు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందించడం జరిగింది.ఏసీపీ రామచంద్ర రావు సేవలు డివిజన్ పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని మైలవరం డివిజన్ పోలీసులు పేర్కొన్నారు.ఆయన మరిన్ని విజయాలు సాధించి, ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని మైలవరం డివిజన్ పోలీస్ సిబ్బంది మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు.

## జీజీహెచ్ మెడిసిన్ విభాగాధిపతి సంతోష్ కుమార్ కు ప్రశంసలు



**కాకినాడ, ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విశిష్ట సేవలు అందించిన పలువురు అధికారులకు,సిబ్బందికి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.దీనిలో భాగంగా మెడికల్ విభాగాధిపతి కె.సంతోష్ కుమార్ ఆసుపత్రి సూపరింటెండెంట్ లావణ్య కుమారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.మెడిసిన్ విభాగంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆయన చేసిన కృషికి సూపరింటెండెంట్ అభినందనలు తెలిపారు

## వీరవల్లి హెడ్ కానిస్టేబుల్‌కు ఉత్తమ సేవా పురస్కారం



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు15(వార్తాప్రభ)**మచిలీపట్నంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వీరవల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సి.హెచ్. గోవిందరావుకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం లభించింది. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.వీరవల్లి పోలీస్ స్టేషన్‌లో విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించినందుకు గోవిందరావును అధికారులు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ సి.హెచ్. గోవిందరావును హనుమాన్ జంక్షన్ సీఐ ఎల్. రమేష్, వీరవల్లి ఎస్ఐ సత్యం సురేష్, స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15(వార్తాప్రభ):**80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసిన హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్.ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ హనుమాన్ నగర్ కాలనీవాసులకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్,వెంకటేష్, ఆర్ఎం రాజు,విఠల్,టీ నర్సింలు,బాలు యాదవ్,ఏక్నాథ్,మందుల శివకుమార్,టైల్ శ్రీనివాస్, ఎర్రన్న,పరమేష్ గౌడ్, శంకర్ సింగ్, కాసిం,నరసింహ చారి, శ్రీకాంత్ యాదవ్ ప్రకాష్ భాస్కర్ లోహిత్ జోగారావు సంగారెడ్డి,రవి,పాల్గొనారావు మహిళలు లలిత, కాలనీవాసులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు

# అన్ని దానాలలో కెల్లా విద్యాదానం మిన్న

**● మరోసారి దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ● సైనిక్ స్కూల్ అభివృద్ధికి రూ.25 లక్షల విరాళం ● ఆర్చరీ అకాడమీకి మరో రూ.5 లక్షలు ● కేతనకొండలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15(వార్తా ప్రభ ప్రతినిధి):**దేశభక్తి, క్రమశిక్షణతో కూడిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో సైనిక్ స్కూల్స్‌ది కీలక పాత్ర అని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. విద్యా రంగం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్న ఆయన, ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ గుర్తింపు పొందిన విద్యాభారతి ఆంధ్రప్రదేశ్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేతాజీ సైనిక్ స్కూల్ అభివృద్ధికి రూ.25 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అలాగే విలువిద్యను ప్రోత్సహించడానికి చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీకి రూ.5లక్షలు ప్రకటించారు.ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలోని నేతాజీ సైనిక్ స్కూల్ ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

**సైనిక శిక్షణతో దేశసేవకు సిద్ధం కావాలి** ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సైనిక్ స్కూల్స్ ద్వారా విద్యతో పాటు శారీరక, మానసిక సామర్థ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తులో దేశ రక్షణ వ్యవస్థలో భాగస్వాములు కావడానికి విద్యార్థులకు మంచి అవకాశం లభిస్తుందని చెప్పారు.దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో విద్యార్థులు కష్టపడి చదువుకోవడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దేశం కోసం సేవ చేయాలనే స్ఫూర్తిని చిన్ననాటి నుంచే పెంచుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన విజన్–2047కు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మెరుగైన ఆంధ్రప్రదేశ్‌ను అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.సైనిక్ స్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ రూ.25 లక్షల విరాళం ప్రకటించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు బావోజీ పండరి చారి**

**దేశభక్తి, ఐక్యతతో సంఘ బలోపేతానికి కృషి చేయాలని నాయకుల పిలుపు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15, (వార్తాప్రభ)** : భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బావోజీ పండరి చారి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభకు విచ్చేసిన వారందరితో కలసి జాతీయ గీతాన్ని ఆలపించి త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పండరి చారిని కుత్బుల్లాపూర్ మండల స్వర్ణకార సంఘం ప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలకు జగద్గిరిగుట్ట స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ప్రభు సత్యనారాయణ చారి, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ చారి, ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) శ్రీనివాస్ చారి, కోశాధికారి లక్కోజి శివ చారి మరియు కార్యవర్గ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. వారిని సత్తిబాబు చారి, సాయి చారి, రాఘవేంద్ర చారి, రాజేష్ చారి, నాగేష్ చారి, అనిల్ చారి, నరేష్ చారి, శ్రీకాంత్ చారి ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశభక్తి, సామాజిక సేవా భావాలతో స్వర్ణకార సమాజాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, ఐక్యతతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు చొల్లేటి శ్రీనివాస్ చారి, ముఖ్య సలహాదారు వి. భాస్కర చారి, నాయన్య సలహాదారు (లీగల్ అడ్వైజర్) అద్దంకి వెంకటాచారి, పరిపాలన సలహాదారు గుండవెల్లి నాగేశ్వర చారి, ప్రధాన కార్యదర్శి నారాయణ చారి, కోశాధికారి శ్రీరామోజు మురళీధర్ చారి, మాజీ కోశాధికారి రమేష్ చారి పాల్గొన్నారు. వారితో పాటు ఆర్. శ్రీహరి చారి, ఆర్. చంద్రశేఖర్ చారి, ఎర్రవెల్లి శ్రీకాంత్ చారి, దూలపల్లి మహేష్ చారి, కొండోజు రంగాచారి, కొండోజి లక్ష్మణ చారి, బి. రామబ్రహ్మం, స్వర్ణ బ్రహ్మయ్య, మూడు మండలాల స్వర్ణకార సంఘాల నాయకులు, కార్యవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఊరు వాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**కంకిపాడు ఆగస్టు (వార్తా ప్రభ, ప్రతినిధి)**కంకిపాడు మండలం పరిసర గ్రామ ప్రాంతాలలో ఊరు వాడల 80 స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన కంకిపాడులో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జండా వందనం చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేశారు కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గన్నవరం రోడ్డు కూడలిలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు ముప్పారాజ ఆధ్వర్యంలో 80 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి గాంధీ, నెహ్రూ చిత్రపటాలకు నివాళులర్పించారు. బస్టాండ్ కూడలిలో మండల బిజెపి అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా వందనం చేసి చిన్నారులకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో 80 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ పాఠశాలలో లైన్స్ క్లబ్ సభ్యులు కాసరనేని కృష్ణ ఆధ్వర్యంలో జెండా



ఆవిష్కరించి విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కంకిపాడు గ్రంథాలయం శాఖలో 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జాతీయ జెండాను గ్రంథాలయ అధికారి రామకృష్ణ ఆవిష్కరించి నివాళు లర్పించారు. కంకిపాడు పోలీస్ స్టేషన్లో 80 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సిఐ రమణ, ఎస్ఐ కేవైదాస్ జండా వందనం చేసి, విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు దక్కిన అరుదైన గౌరవం

**మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబుకి ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు**

**మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సిఐ కె.కిషోర్ బాబు**



**మైలవరం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి** :విధి నిర్వహణలో భాధ్యతగా వ్యవహరించడం, ప్రజల శాంతి భద్రతలే తక్షణ కర్తవ్యంగా ముందుకు వెళుతూ జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ నేరాల నియంత్రణలో సమర్థవంతమైన చర్యలు, నిరంతర మానిటరింగ్,సైబర్ నేరాలపై గ్రామాల లో అవగాహన సదస్సులు వంటి విశిష్ట సేవలకు గుర్తింపుగా సిఐ కె.కిషోర్ బాబు కి ఉత్తమ సేవా పురస్కార్ గౌరవం దక్కింది.80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు కు కిషోర్ బాబు ఎంపికయ్యారు.ఈ నెల 15వ తేదీ శనివారం విజయవాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా కిషోర్ బాబు మెరిటోరియస్ సర్టిఫికెట్ అందుకున్నారు.విజయవాడ సీపీ ఎస్.వి.రాజశేఖర్ బాబు (ఐపీఎస్) కిషోర్ బాబు ను అభినందించారు. అలాగే మైలవరం సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు, ఏ ఎస్ ఐ లు,పోలీస్ సిబ్బంది మైలవరం సిఐ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## జగద్గిరిగుట్టలో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆకుల సతీష్, నల్లా జయశంకర్ గౌడ్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ**

**యువత నిరంతరం దేశ సేవకు కృషి చేయాలని నాయకుల పిలుపు**



**జగద్గిరిగుట్ట, ఆగస్టు 15, (వార్తాప్రభ)** : భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట 280 విభాగం (డివిజన్) పరిధిలోని ఆర్జీకే ఏడవ (బ్లాక్) వద్ద మువ్వన్నెల జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ ఖడ్గసేన యువజన (యూత్) నాయకుడు వెంకట్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆకుల సతీష్, నల్ల జయశంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విచ్చేసిన వారందరితో కలసి జాతీయ గీతాన్ని ఆలపించి త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్, నల్ల జయశంకర్ గౌడ్ మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నేటి యువత (యూత్) కేవలం స్వప్రయోజనాలకే పరిమితం కాకుండా, దేశాభివృద్ధికి, దేశ సేవకు ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. యువతలోని శక్తిసామర్థ్యాలు సమాజ శ్రేయస్సుకు, జాతీయ సమగ్రతకు ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ ఖడ్గసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సదరు సంస్థకు చెందిన యువకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఈ కార్యక్రమం సాగింది.

## మహనీయుల త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15(వార్తా ప్రభ ప్రతినిధి):**స్వాతంత్ర సాధన కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలు సైతం త్యాగం చేశారని, వారి త్యాగాల స్ఫూర్తితో అందరం ముందుకు సాగాలని అన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య. 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కొండపల్లి, మండల పరిధిలోని ఈలప్రోలు జరిగిన వేడుకలలో ముఖ్య ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరేసి అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశం మనకి ఏమి ఇచ్చింది అని కాకుండా దేశానికి మనం ఏమి ఇచ్చాం అని ప్రతి ఒక్కరి ప్రశ్నించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, స్థానిక టిడిపి నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సిఐ సుబ్రహ్మణ్యం కు ఉత్తమ సేవా పథకం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎ సుబ్రహ్మణ్యం కు ఉత్తమ సేవా పథకం లభించింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఇబ్రహీంపట్నం సీఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తనదైన శైలిలో కేసులను పరిష్కరిస్తున్నారు చంద్రశేఖర్. ఇటీవల జరిగిన పలు నేరాలలో చాకచక్యంతో వ్యవహరించి అత్యంత వేగంగా కేసులను పరిష్కరించారు. ముఖ్యంగా దొంగ నోట్ల కేసులో ఆయన వ్యవహరించిన తీరు, కేసు మూలాలను ఛేదించడం ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## మంత్రి,ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ సేవ పత్రాన్ని అందుకున్న ఎస్సై పైడి బాబు



**కృత్తివెన్ను ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి**కృష్ణాజిల్లా మచిలీపట్నంలో 80 వ సంవత్సర స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతిభ పురస్కార పత్రాన్ని కృత్తివెన్ను సబ్ ఇన్స్పెక్టర్ ఎ.పైడిబాబు మరియు కృత్తివెన్ను పోలీస్ కానిస్టేబుల్ కే.చందుఈ పత్రాన్ని భూగర్భ గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మరియు కృష్ణాజిల్లా ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ చేతుల మీదుగా అందుకున్నారు

## మువ్వన్నెల జెండా ఆవిష్కరించిన జూపల్లి సత్యనారాయణ



**కూకట్ పల్లి,ఆగస్ట్ 15(వార్తాప్రభ):**80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు హనుమాన్ నగర్ చౌరస్తా వద్ద సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు టీ నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జూపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ భారత స్వతంత్రం కోసం కృషి చేసిన మహనీయులను స్మరించుకుంటూ యువత వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టీ.నర్సింలు, లక్ష్మీనారాయణ, హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్,ఎర్రన్న,పరమేష్ గౌడ్, శంకర్ సింగ్,కాసిమ్ యాదవ్, ప్రకాష్,జోగారావు,రవి, మహిళలు లలిత, కాలనీవాసులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.